www.golkondanews.com RNI TELTEL/2023/88463

ప్రభాత
# గోల్కొండ
తెలుగు దిన పత్రిక
సామాన్యుని అక్షర ఆయుధం...

ప్రచురణ: తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 161 | 18 సోమవారం ,జనవరి 2026 | పేజీలు :12 | వెల: రూ. 5/-

కరీంనగర్, హైదరాబాద్, వరంగల్, నిజామాబాద్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం

ప్రభాత గోల్కొండ తెలుగు దిన పత్రిక RNI TELTEL/2023/88463

మండలాల వారిగా రిపోర్టర్స్ కావలెను

ప్రభాత గోల్కొండ తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేయుటకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగు భాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి దరఖాస్తులు కోరబడుచున్నవి.

కావలసిన ప్రాంతాలు :

కరీంనగర్ జిల్లా : కరీంనగర్ టౌన్, మానకొండూర్, శంకరపట్నం, జమ్మికుంట, తిమ్మాపూర్, గన్నేరువరం, హుజురాబాద్ రూరల్, చొప్పదండి, గంగాధర.
రాజన్న సిరిసిల్ల జిల్లా : సిరిసిల్ల టౌన్, ముస్తాబాద్, వేములవాడ టౌన్, రుద్రంగి, చందుర్తి, ఇల్లంతకుంట.
పెద్దపల్లి జిల్లా : పెద్దపల్లి టౌన్, గోదావరిఖని, కమాన్‌పూర్, సుల్తానాబాద్, పాలకుర్తి, ఓదెల, కాల్వశ్రీరాంపూర్, జూలపల్లి, ఎలిగేడు, 8 ఇన్‌క్లైన్ కాలని, పెద్దపల్లి టౌన్, రూరల్, మంథని రూరల్.
జగిత్యాల జిల్లా : జగిత్యాల టౌన్, కోరుట్ల, గొల్లపల్లి, రాయికల్, మేడిపెల్లి, కథలాపూర్, ఇబ్రహీంపట్నం, ధర్మపురి, పెగడపల్లి, బుగ్గారం, సారంగాపూర్, వెల్గటూర్.

ప్రభాత గోల్కొండ తెలుగు దిన పత్రిక సామాన్యుని అక్షర ఆయుధం...
కార్యాలయం : ప్లాట్ నెం. 63, బండ్లగుడ, నాగోల్, హైదరాబాద్-500068.
పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
సెల్: 9494284768

## ట్రంప్ సుంకాల దెబ్బకు పెరిగిన
# స్కూల్ డ్రాపౌట్లు!
### సూరత్‌లో కళ తప్పిన వజ్రాల ఫ్యాక్టరీలు



**న్యూఢిల్లీ, జనవరి 18: గోల్కొండ :**

గుజరాత్‌లో విద్యార్థులు మధ్యలోనే చదువులు మానేయడానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఏమిటి సంబంధం? భారతీయ వస్తువులపై ట్రంప్ విధించిన 50 శాతం ప్రతీకార సుంకాలతో గుజరాత్ జీవనాడిగా భావించే వజ్రాల పరిశ్రమ మెరుపులు తగ్గడమేగాక అవి పాఠశాల తరగతి గదులపై కూడా ప్రభావం చూపాయి. ఉద్యోగాలు కోల్పోయి, వేతనాలు తగ్గిపోయిన లక్షలాదిమంది వజ్ర పరిశ్రమ కార్మికులు తమ పిల్లల చదవులకు మంగళం పాడారు.ట్రంప్ విధించిన 50 శాతం సుంకాల ప్రభావం భారత్‌లో వజ్రాల నగరంగా పేరుగాంచిన సూరత్‌పై తీవ్రంగా ప్రభావం చూపించింది.

మిగతా 2లో...

## కాంగ్రెస్ అక్రమ వలసదారులను
# పెంచి పోషించింది

కాంగ్రెస్ పార్టీ ప్రతికూల రాజకీయాలను దేశ ప్రజలు తిరస్కరిస్తున్నారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దేశవ్యాప్తంగా బీజేపీకి ప్రజల్లో మద్దతు పెరుగుతోందని చెప్పారు. ప్రజల మొదటి ఎంపికగా తమ పార్టీ మారిందని తెలిపారు. ఓటర్లు సుపరిపాలన, అభివృద్ధిని కోరుకుంటున్నారని, బీహార్ ఎన్నికలు.. తిరువనంతపురం, ముంబయి స్థానిక ఎన్నికల్లో ఈ విషయం స్పష్టమయ్యిందని చెప్పారు.త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న అస్సాంలో ఇవాళ ప్రధాని మోదీ పర్యటించారు. కలియాబోర్ ప్రాంతంలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. దేశాన్ని ఎన్నో ఏళ్లు పాలించినప్పటికీ కాంగ్రెస్‌కు అభివృద్ధి అజెండా లేదని, అందువల్లే ఆ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని అన్నారు.

మిగతా 2లో...



### మీకు గొడవలుంటే తలుపులు మూసుకుని కొట్టుకోండి.. NTV, ABN పై
# సీఎం ఫైర్

**ఖమ్మం : జనవరి 18: గోల్కొండ**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇవాళ ఖమ్మం పర్యటనకు వెళ్లారు. అక్కడ జరిగిన బహిరంగ సభలో ఆయన స్థానిక ప్రజాప్రతినిధులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపై ఆరోపణలు చేస్తూ ఏబీఎన్ రాధాకృష్ణ రాసిన వీకెండ్ స్టోరీపై ఆయన స్పందించారు. రెండు టీవీ ఛానెల్‌లు స్వార్థ ప్రయోజనాల కోసం రాజకీయ నాయకులను వివాదంలోకి లాగవద్దని సూచించారు.ఆ రెండు ఛానెళ్ల యాజమాన్యాల మధ్య గొడవలు ఉంటే వాళ్లు తలుపులు మూసుకుని కొట్టుకోవాలని సీఎం వ్యాఖ్యానించారు. అంతేతప్ప రాజకీయ నాయకులను ఆ గొడవల్లోకి లాగొద్దని చెప్పారు. తన మంత్రుల మీద తప్పుడు ప్రచారాలు చేసినా, వారిని బదనాం చేసినా బాగుండదని హెచ్చరించారు. అదేవిధంగా ఎన్టీ రామారావు వర్ధంతి సందర్భంగా ఆయనను స్మరించుకున్నారు. 'తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన నాయకుడు' అని కొనియాడారు.



# మీరు, మీరు చూసుకోండి...
### మా మంత్రుల జోలికి రావొద్దు: మీడియాకు రేవంత్ రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్

- మీడియా సంస్థల మధ్య గొడవలుంటే తలుపులు మూసుకొని కొట్టుకోవాలన్న సీఎం రేవంత్
- మంత్రులను బద్నాం చేయవద్దు, రాసేముందు తన వివరణ తీసుకోవాలని సూచన
- సింగరేణి టెండర్లలో అవినీతికి తావులేదు, అనుభవం ఉన్నవారికే కాంట్రాక్టులు అని స్పష్టం
- అయోధ్యలా భద్రాచలాన్ని అభివృద్ధి చేస్తామని హామీ, బీఆర్ఎస్‌పై తీవ్ర విమర్శలు
- ఖమ్మంలో రూ.362 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన

మిగతా 2లో...



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియా సంస్థలపై తీవ్ర స్వరంతో విరుచుకుపడ్డారు. తమ మంత్రుల ప్రతిష్ఠకు భంగం కలిగించేలా వార్తలు రాయవద్దని, మీడియా సంస్థల మధ్య ఏవైనా గొడవలుంటే తలుపులు మూసుకుని కొట్టుకోండి అని ఘాటుగా వ్యాఖ్యానించారు. సింగరేణి బొగ్గు గనుల కేటాయింపులో కుంభకోణం జరిగిందంటూ మీడియాలో వచ్చిన కథనాలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఖమ్మం జిల్లాలో పర్యటించిన ఆయన, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఏదులాపురంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు.ఈ సందర్భంగా మీడియాను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "మీకు గొడవలుంటే మీరు, మీరు చూసుకోండి. మా మంత్రుల జోలికి మాత్రం రావొద్దు. ఏదైనా రాసేముందు నన్ను వివరణ అడగండి, నేను ఎప్పుడైనా అందుబాటులో ఉంటాను.

### రోహిత్ వేముల
# చట్టాన్ని తీసుకొస్తాం
### జస్టిస్ ఫర్ రోహిత్ వేముల క్యాంపెయిన్ కమిటీకి డిప్యూటీ సీఎం భట్టివిక్రమార హామీ

**హైదరాబాద్, జనవరి 18: గోల్కొండ :**

రాష్ట్రంలో వీలైనంత తొందరగా రోహిత్ వేముల చట్టాన్ని తీసుకొస్తామని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార చెప్పారు. శనివారం ప్రజాభవన్‌లో జస్టిస్ ఫర్ రోహిత్ వేముల క్యాంపెయిన్ కమిటీ సభ్యులు భట్టివిక్రమార్కతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో రోహిత్ వేముల చట్టం తీసుకురావాలంటూ దేశ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కూడా సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారని గుర్తుచేశారు. సీఎంతో చర్చించి రోహిత్ వేముల చట్టాన్ని తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని భట్టి తెలిపారు. క్యాంపెయిన్ కమిటీ రూపొందించిన ముసాయిదాను కమిటీ సభ్యులు డిప్యూటీ సీఎంకు అందజేశారు. ఈ సందర్భంగా కొన్ని విజ్ఞప్తులు చేశారు. రోహిత్ కేసును పారదర్శకంగా విచారణ జరిపించాలని కోరారు. రోహిత్ మరణం తర్వాత హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో 50 మంది విద్యార్థులు, ఇద్దరు టీచర్లపై నాన్ బె యిలబుల్ కేసులు నమోదయ్యాయని, వాటినుంచి వారికి విముక్తి కల్పించాలని కోరారు.



# మేడారంలో తెలంగాణ క్యాబినెట్ భేటీ



తెలంగాణ మంత్రివర్గం తొలిసారి హైదరాబాద్ వెలుపల సమావేశం కాబోతున్నది. ఆదివారం మేడారంలో తెలంగాణ క్యాబినెట్ భేటీ కానున్నది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరుగనున్న ఈ సమావేశంలో.. మున్సిపల్ ఎన్నికలు, గోదావరి పుష్కరాల నిర్వహణపై చర్చ జరగనున్నట్లు తెలిసింది. పునర్నిర్మించిన మేడారం ఆలయాన్ని సీఎం ఇవాళ ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా అక్కడే మంత్రివర్గ సమావేశం నిర్వహించాలని ప్రభుత్వ నిర్ణయించింది. ఇదిలావుంటే ఆలయ ప్రారంభం కోసం ఇవాళ సీఎం రేవంత్ రెడ్డి వెళ్తుండటంతో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. వరంగల్ నుంచి వెళ్ళేవారికి ములుగు, పస్రానార్లాపూర్ మీదుగా మాత్రమే మేడారానికి ఎంట్రీ ఉంటుంది.తాడ్వాయి మీదుగా వెళ్లే వాహనాలకు ఎంట్రీ లేదు. అదేవిధంగా తిరుగు ప్రయాణంలో కూడా బయ్యక్కపేట, భూపాలపల్లి, పరకాల, గుడెప్పాడ్ మీదుగా వరంగల్ వైపు వెళ్లాల్సి ఉంటుంది.

### ఆస్తుల సంపాదన కోసం
# రాజకీయాల్లోకి రాలేదు

- నైనీ బొగ్గు బ్లాక్ టెండర్ల విషయంలో ఓ పత్రికలో అడ్డగోలు రాతలంటూ ఫైర్
- కట్టుకథలకు భయపడి లొంగిపోయే వ్యక్తిని కాదన్న డిప్యూటీ సీఎం
- ప్రభుత్వ వనరులు ప్రజలకు సమానంగా పంచడమే తన లక్ష్యమని వెల్లడి



02

### తెలంగాణలో ప్రైవేట్ స్కూల్ ఫీజులకు కళ్లెం...
# త్వరలో కొత్త చట్టం

- ప్రైవేట్ స్కూల్ ఫీజుల నియంత్రణకు తెలంగాణ ప్రభుత్వం కసరత్తు
- రెండేళ్లకు ఒకసారి 8 శాతం ఫీజు పెంపునకు ప్రతిపాదన
- ప్రభుత్వ నిర్ణయంపై ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల అభ్యంతరం
- త్వరలో కేబినెట్ ముందుకు ఫీజుల నియంత్రణ బిల్లు




02

### మున్నేరు-పాలేరు లింక్‌కు
# 162.57 కోట్లు

**హైదరాబాద్, జనవరి 18: గోల్కొండ**



ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో 1.38 లక్షల ఎకరాలకు సాగునీటిని స్థిరీకరించేందుకు ప్రభుత్వం మున్నేరు-పాలేరు లింక్ పథకాన్ని చేపట్టిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. దీనికి రూ.162.57 కోట్లు కేటాయించిందని శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. 50 టీఎంసీలను వినియోగించుకునే లక్ష్యంతో గ్రావిటీ లింక్ స్కీమ్‌ను చేపడుతున్నట్టు పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా పాలేరు రిజర్వాయర్ ఎగువభాగంలో 40 వేల ఎకరాల ఎన్ఎస్‌పీ ఆయకట్టుకు భరోసా లభిస్తుందని, శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ స్టేజ్-2 ఆయకట్టు, భక్తరామదాసు ఎత్తిపోతల పథకం డీబీఎం 60 కింద 76,308 ఎకరాల ఆయకట్టు, మోతే ఎత్తిపోతల పథకం కింద 46,712 ఎకరాల ఆయకట్టుకు ఆదనపు ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. ప్రాజెక్టు పూర్తయితే ఏటా ప్రభుత్వానికి రూ.120 కోట్ల విద్యుత్ ఖర్చులు ఆదా అయ్యే ఆసారమున్నదని తెలిపారు.

## కాంగ్రెస్ అక్రమ వలసదారులను
# పెంచి పోషించింది

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ తన రాజకీయాల కోసం భారత వ్యతిరేక భావజాలం ఉన్న వ్యక్తులతో జట్టు కట్టిందని ఆరోపించారు. చొరబాటుదారుల మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం కోసం ఎన్నో ఏళ్లు కాంగ్రెస్ పార్టీ అస్సాంలో వారికి ఆశ్రయమిచ్చిందని ప్రధాని చెప్పారు. ఆ పార్టీ హయాంలో పెద్ద మొత్తంలో చొరబాటుదారులు రాష్ట్రంలోకి వచ్చారని అన్నారు. కాంగ్రెస్ పెంచి, పోషించిన అక్రమ వలసదారులు ప్రజల భూములు ఆక్రమించుకుంటున్నారని చెప్పారు. వారి సంస్కృతిపై దాడి చేస్తున్నారని అన్నారు. దీనివల్ల అస్సాం ప్రజల అస్తిత్వం ప్రమాదంలో పడిందని ప్రధాని చెప్పారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలో ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి మరిన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# వెంకన్న మీద ఒట్టేసి లక్కీడ్రా పేరిట మోసం... కరాటే కల్యాణి ఫిర్యాదు

రూ.399 కడితే ఫార్చ్యూనర్ కారు ఇస్తామంటూ ప్రచారం

సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు ప్రవీణ్, మహేందర్‌పై ఆరోపణలు

హైదరాబాద్ పంజాగుట్ట పీఎస్‌లో ఐటీ చట్టం కింద కేసు నమోదు

తిరుమల ప్రాంగణంలో ప్రచారం చేశారని ఫిర్యాదులో వెల్లడి




తిరుమల శ్రీవారి సన్నిధి సాక్షిగా కొందరు సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు భారీ మోసానికి పాల్పడుతున్నారంటూ బీజేపీ నాయకురాలు, నటి కరాటే కల్యాణి పోలీసులకు ఫిర్యాదు చేశారు. లక్కీ డ్రా పేరుతో ప్రజల నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తూ హైదరాబాద్‌లోని పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఆమె ఫిర్యాదు దాఖలు చేశారు. వివరాల్లోకి వెళితే, ప్రవీణ్ కాస, సిద్ధమోని మహేందర్ అనే ఇద్దరు సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు ఈ మోసానికి పాల్పడుతున్నారని కరాటే కల్యాణి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. కేవలం ₹399 చెల్లిస్తే లక్కీ డ్రాలో ఫార్చ్యూనర్ కారు, ఐఫోన్, టీవీ, బైక్ వంటి ఖరీదైన బహుమతులు గెలుచుకోవచ్చని వీరు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా, అత్యంత పవిత్రమైన తిరుమల ఆలయ ప్రాంగణాన్ని ఈ మోసపూరిత ప్రచారానికి వాడుకున్నారని, ఇది భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ లక్కీ డ్రా ద్వారా ఇప్పటికే నిందితులు ప్రజల నుంచి కోట్లాది రూపాయలు దండుకున్నారని ఆరోపించారు. కరాటే కల్యాణి ఫిర్యాదు ఆధారంగా పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులపై ఐటీ చట్టం 2008లోని సెక్షన్ 318(4), సెక్షన్ 66 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

# కరూర్ తొక్కిసలాట కేసు... నటుడు విజయ్‌కు మరోసారి సీబీఐ సమన్లు

రేపు ఢిల్లీలో విచారణకు హాజరు కావాలని ఆదేశం

41 మంది మృతికి కారణమైన ఘటనపై కొనసాగుతున్న దర్యాప్తు

ఇప్పటికే ఈ నెల 12న ఒకసారి విజయ్‌ను ప్రశ్నించిన అధికారులు

ఈ కేసులో పలువురు టీవీకే నేతల విచారణ పూర్తి



తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత, నటుడు విజయ్‌కు కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) మరోసారి సమన్లు జారీ చేసింది. కరూర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించిన కేసు విచారణలో భాగంగా సోమవారం ఢిల్లీలోని తమ కార్యాలయంలో హాజరు కావాలని ఆదేశించింది. ఈ మేరకు విజయ్ ఈ సాయంత్రం ఢిల్లీకి బయలుదేరనున్నట్లు తెలుస్తోంది. 2025 సెప్టెంబర్ 27న కరూర్‌లో విజయ్ నిర్వహించిన రాజకీయ ప్రచార కార్యక్రమంలో భారీగా జనం తరలిరావడంతో తొక్కిసలాట జరిగింది. ఈ దుర్ఘటనలో 41 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన తమిళనాడు వ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించడంతో దర్యాప్తు బాధ్యతను సీబీఐ చేపట్టింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ అజయ్ రస్తోగి నేతృత్వంలోని కమిటీ ఈ విచారణను పర్యవేక్షిస్తోంది. ఈ కేసులో భాగంగా సీబీఐ ఇప్పటికే టీవీకే ప్రధాన కార్యదర్శి బుస్సీ ఆనంద్, ఎన్నికల నిర్వహణ విభాగం ప్రధాన కార్యదర్శి అధవ్ అర్జున, సంయుక్త ప్రధాన కార్యదర్శి నిర్మల్ కుమార్, కరూర్ జిల్లా కార్యదర్శి మదియళగన్ వంటి పలువురు ముఖ్య నేతలను విచారించింది. వారిచ్చిన సమాచారం ఆధారంగా విజయ్‌ను ప్రశ్నించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగానే ఈ నెల 12న విజయ్ తొలిసారి ఢిల్లీలో సీబీఐ ఎదుట హాజరయ్యారు. ఆ రోజు అధికారులు ఆయన్ను సుదీర్ఘంగా ప్రశ్నించారు. కరూర్ సభ ఏర్పాట్లు ఎవరు చేశారు, భద్రతా చర్యలపై ముందస్తు సమాచారం ఉందా, సభాస్థలికి ఎందుకు ఆలస్యంగా వచ్చారు వంటి కీలక ప్రశ్నలు అడిగినట్లు సమాచారం. పొంగల్ పండుగ తర్వాత మరోసారి నోటీసులు జారీ చేసి, రెండో దశ విచారణకు పిలిచారు. ఈ ఘటనలో బాధ్యులను గుర్తించే పనిలో దర్యాప్తు సంస్థ వేగం పెంచింది.

# రెండేళ్ల క్రితం గ్యాంగ్‌రేప్‌కు గురైన బాధితురాలు కన్నుమూత.. నేటికీ దొరకని నిందితులు

మణిపూర్‌లో సామూహిక అత్యాచారానికి గురైన కుకీ యువతి మృతి దాడిలో అయిన తీవ్రగాయాల వల్లే అనారోగ్యంతో మరణించినట్లు కుటుంబం వెల్లడి ఘటన జరిగి రెండేళ్ల దాటినా కేసులో ఒక్కరిని కూడా అరెస్ట్ చేయని సీబీఐ న్యాయం జరగలేదంటూ గిరిజన సంఘాల నుంచి వెల్లువెత్తిన ఆగ్రహం మణిపూర్‌లో జాతి హింస సమయంలో సామూహిక అత్యాచారానికి గురైన ఓ కుకీ-జో యువతి ప్రాణాలు విడిచింది. ఒకే గదికి పరిమితమైంది" అని ఆమె తల్లి ఆవేదన వ్యక్తం చేశారు. 8న వాంతులు, విరేచనాలు మొదలవ్వడంతో ఒక్కరోజులోనే ప్రాణాలు కోల్పోయిందని కన్నీటి పర్యంతమయ్యారు. ఈ కేసుకు సంబంధించి 2023 జులైలో జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి, దర్యాప్తును సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ)కి బదిలీ చేశారు. అయితే, దర్యాప్తు సంస్థ కేసును చేపట్టి రెండేళ్ల దాటినా ఒక్కరినీ అరెస్ట్ చేయలేకపోయింది. యువతి మృతి పట్ల కమిటీ ఆన్ ట్రైబల్ యూనిటీ (జశీఖ) వంటి గిరిజన సంఘాలు తీవ్ర సంతాపం వ్యక్తం చేశాయి. న్యాయం చేయడంలో దర్యాప్తు సంస్థలు విఫలమయ్యాయని ఆరోపిస్తూ పలుచోట్ల కొవ్వొత్తుల ప్రదర్శనలు నిర్వహించారు.

# మీరు, మీరు చూసుకోండి...

మొదటిపేజీ తరువాయి

అంతేకానీ మా మంత్రులను బద్నాం చేయొద్దు. వారిపై వార్తలు వస్తే నా గౌరవానికి భంగం కలుగుతుంది" అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు మీడియా సంస్థల మధ్య వివాదం నడుస్తోందన్న ప్రచారం నేపథ్యంలో సీఎం ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. బీఆర్ఎస్ నేతలు బలపడేలా తప్పుడు ప్రచారాలు చేయవద్దని ఆ రెండు మీడియా సంస్థలకు హితవు పలికారు. అనంతరం సింగరేణి అంశంపై మాట్లాడుతూ, కొన్ని పత్రికలు బొగ్గు మాయమైందని, కుంభ కోణం జరిగిందని అసత్యాలు రాస్తున్నాయని విమర్శించారు. "సింగరేణి టెండర్లను అనుభవం ఉన్న సంస్థలకే ఇస్తాం. ఇందులో ఏ మాత్రం అవినీతికి తావు లేదు. మా రెండేళ్ల పాలనలో ఎలాంటి అవకతవకలు జరగలేదు" అని ఆయన స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా నుంచే తన రాజకీయ ప్రస్థానం ప్రారంభమైందని గుర్తు చేసుకున్న రేవంత్, జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా రూ.362 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ, ఆ ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డు పొందాలంటే ఎవరో ఒకరు చనిపోవాల్సిన దుస్థితి ఉండేదని, కానీ తమ కాంగ్రెస్ ప్రభుత్వం లక్షలాది మందికి కొత్త రేషన్ కార్డులు ఇచ్చిందని తెలిపారు. ఎన్టీఆర్ రూ.2కే కిలో బియ్యం ఇస్తే, తాము ఉచితంగా సన్నబియ్యం అందిస్తు /న్నామని, వైఎస్ఆర్ ఉచిత విద్యుత్ స్ఫూర్తితో 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇస్తున్నామని వివరించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను పేదలకు కేటాయించామని చెప్పారు. భద్రాచలం అభివృద్ధిపై మాట్లాడుతూ, కేసీఆర్ రూ.100 కోట్లు ఇస్తానని మాట తప్పారని, తమ ప్రభుత్వం భూసేకరణ పూర్తి చేసి అయోధ్య తరహాలో భద్రాద్రిని అద్భుతంగా తీర్చిదిద్దుతుందని హామీ ఇచ్చారు. మంత్రులంతా సమన్వయంతో పనిచేస్తున్నారని, రాబోయే పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని, తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# ట్రంప్ సుంకాల దెబ్బకు పెరిగిన స్కూల్ డ్రాపౌట్లు!

మొదటిపేజీ తరువాయి

2025 విద్యా సంవత్సరం మధ్యలోనే లక్షలాది మంది పిల్లలు తమ చదువులను అర్ధాంతరంగా నిలిపివేశారు. పారిశ్రామిక హబ్‌గా, దేశంలోనే అత్యంత ప్రగతిశీల రాష్ట్రంగా పేరుగాంచిన గుజరాత్‌లో స్కూల్ డ్రాపౌట్ల పరిస్థితిని శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన నివేదిక వెల్లడించింది. స్కూల్ డ్రాపౌట్లపై రాష్ట్రాల వారీగా ప్రభుత్వం అందచేసిన వివరాలు గుజరాత్‌లో నెలకొన్న పరిస్థితికి అద్దం పట్టాయి. 2024-25లో గుజరాత్‌లో స్కూల్ డ్రాపౌట్ల సంఖ్య 54,541 ఉండగా 2025-26లో అది 341 శాతం పెరిగి 2.4 లక్షలకు చేరుకోవడం ఆందోళనకరం. సూరత్‌లోని 24 మున్సిపల్ కార్పొరేషన్ స్కూళ్లలో 600 మందికి పైగా విద్యార్థులు చదువులను అర్ధాంతరంగా మానేసినట్టు అధికారిక గణాంకాలు వెల్లడించాయి. 2025 జూలైలో ట్రంప్ విధించిన 25 శాతం ప్రతీకార సుంకాలు అమలులోకి రాగా ఆగస్టులో మరో 25 శాతం సుంకాలు అమలులోకి వచ్చాయి. భారత్ నుంచి కట్, పాలిష్ చేసిన వజ్రాలకు అమెరికా అతిపెద్ద మార్కెట్ (40 శాతం)గా ఉంది. సుంకాల ప్రభావంతో అనేక వజ్రాల ఫ్యాక్టరీలు మూతపడ్డాయి. ఫ్యాక్టరీలు వేల మంది కార్మికులను తొలగించడం, జీతాలు తగ్గించడం వంటి చర్యలకు పాల్పడ్డాయి. ఆదాయాలు తగ్గిపోవడంతో కార్మికులకు తమ పిల్లల ప్రైవేట్ స్కూళ్ల ఫీజులు మోయలేని భారంగా మారాయి. దీంతో పిల్లల చదువు మధ్యలోనే ముగిసిపోయింది. 2025 సంవత్సరం రెండో భాగంలోనే అధిక సంఖ్యలో డ్రాపౌట్లు సంభవించడం, ట్రంప్ సుంకాలు కూడా అదే సమయంలో అమలులోకి రావడం గమనార్హం. నెలకు రూ. 30,000-35,000 ఆదాయం పొందే కార్మికుల జీతాలు రూ. 20,000-22,000కు పడిపోయాయని ప్రభుత్వ ప్రాయోజిత ఇండియన్ డైమండ్ ఇన్‌స్టిట్యూట్ చైర్‌పర్సన్ దినేష్ నవాదియా తెలిపారు. ఈ తగ్గింపు నేరుగా కార్మికుల పిల్లల చదువులు, వైద్య ఖర్చులు, రోజువారీ ఖర్చులపై ప్రత్యక్ష ప్రభావం చూపినట్టు ఆయన చెప్పారు. కార్మికులు తమ పిల్లలను ప్రైవేట్ స్కూళ్ల నుంచి ప్రభుత్వ స్కూళ్లకు మార్చాల్సిన అనివార్యత ఏర్పడినట్టు వివరించారు.

# ఆస్తుల సంపాదన కోసంరాజకీయాల్లోకి రాలేదు

మొదటిపేజీ తరువాయి

కట్టుకథలు, పిట్ట కథలు అల్లి ప్రజలను మభ్య పెట్టేలా కథనాలు ప్రచురిస్తే భయపడి లొంగిపోయే వ్యక్తిని కాదంటూ తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఓ పత్రికపై మండిపడ్డారు. నైనీ బొగ్గు గనుల టెండర్ల వ్యవహారంలో తనపై ఆరోపణలు గుప్పిస్తూ ఓ పత్రికలో వచ్చిన కథనంపై భట్టి స్పందించారు. ప్రజాభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆస్తుల సంపాదన కోసమో, వ్యాపారాన్ని విస్తరించుకునేందుకో రాజకీయాల్లోకి రాలేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆస్తులను, వనరులను ప్రజలకు సమానంగా పంచడమే తన లక్ష్యమని ఆయన చెప్పారు. "నైనీ బొగ్గు బ్లాక్ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారమే టెండర్లు పిలవాలని సింగరేణి సంస్థకు సూచించాం. టెండర్లను పిలిచింది సింగరేణి సంస్థే తప్ప మంత్రి కాదు. గనులు ఉన్న ప్రాంతం క్లిష్టమైనది కావడంతో ఫీల్డ్ విజిట్ నిబంధన తప్పనిసరి. కేంద్ర ప్రభుత్వ సంస్థల్లోనూ ఇలాంటి నిబంధనలు ఉన్నాయి. సింగరేణి ప్రజల ఆస్తి.. బొగ్గు గనులు ప్రజల ఆత్మగౌరవం. గద్దలు, దోపిడీదారులు, వ్యవస్థీకృత నేరగాళ్ల నుంచి తెలంగాణ ఆస్తులను కాపాడతాను. మీడియా సంస్థల మధ్య ఉన్న విషయాల్లోకి ప్రజాప్రతినిధులను లాగొద్దు. వ్యక్తిత్వాన్ని హననం చేసే కథనాలు రాసే అధికారం ఎవరికీ లేదు. ఆ మీడియా కథనంలో నా పేరును అనవసరంగా తీసుకువచ్చారు. ఆ పత్రికలో వచ్చిన కథనం వెనుక రాజకీయ ఉద్దేశం ఏమిటో తెలిశాక పూర్తి వివరాలు వెల్లడిస్తా. వైఎస్ రాజశేఖర్ రెడ్డిపై ఉన్న కోపాన్ని ఆయన సన్నిహితుడినైన నాపై చూపిస్తున్నారు. నాయకుల మధ్య విభేదాలు సృష్టించేందుకు కట్టుకథలు రాశారు. ఈ కట్టుకథలకు భయపడి లొంగిపోయే వ్యక్తిని కాదు" అని భట్టి విక్రమార్క అన్నారు.

# 'గాజా శాంతి బోర్డు'లో సభ్యత్వంపై వివాదం.. రూ.9 వేల కోట్ల ఫీజుపై వైట్ హౌస్ క్లారిటీ

గాజా శాంతి బోర్డులో సభ్యత్వానికి 1 బిలియన్ డాలర్లు అవసరమంటూ వార్తలు

ఈ ఆరోపణలను తప్పుదోవ పట్టించేవిగా పేర్కొన్న వైట్ హౌస్

ఇది శాశ్వత సభ్యత్వం కోసమే కానీ, కనీస రుసుము కాదని స్పష్టీకరణ

ట్రంప్ ఛైర్మన్‌గా, అమెరికన్ల ఆధిపత్యంతో బోర్డు ఏర్పాటు

గాజాలో శాంతిభద్రతల కోసం ప్రత్యేక అంతర్జాతీయ దళం నియామకం



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏర్పాటు చేసిన 'గాజా బోర్డ్ ఆఫ్ పీస్'లో సభ్యత్వం పొందాలంటే దేశాలు 1 బిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో రూ. 9,087 కోట్లు) చెల్లించాల్సి ఉంటుందంటూ వచ్చిన వార్తలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. అయితే ఈ ఆరోపణలను వైట్ హౌస్ తీవ్రంగా ఖండించింది. ఈ నివేదికలు తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని, బోర్డులో చేరడానికి ఎలాంటి కనీస సభ్యత్వ రుసుము లేదని స్పష్టం చేసింది. బ్లూమ్‌బెర్గ్ నివేదిక ప్రకారం, ఈ బోర్డుకు సంబంధించిన ముసాయిదా చార్టర్‌లో ఈ విషయం ప్రస్తావించారు. బోర్డుకు తొలి ఛైర్మన్‌గా ట్రంప్ వ్యవహరిస్తారని, సభ్యులను ఆహ్వానించే అంశంపై ఆయనే తుది నిర్ణయం తీసుకుంటారని అందులో ఉంది. చార్టర్ అమల్లోకి వచ్చిన మొదటి సంవత్సరంలోగా 1 బిలియన్ డాలర్లకు పైగా నగదు నిధులను అందించే దేశాలకు మూడేళ్ల సభ్యత్వ కాలపరిమితి వర్తించదని, వారికి శాశ్వత సభ్యత్వం లభిస్తుందని ఆ ముసాయిదాలో పేర్కొన్నట్టు బ్లూమ్‌బెర్గ్ తెలిపింది. ఈ కథనంపై స్పందించిన వైట్ హౌస్.. "ఇది తప్పుదోవ పట్టించేది. శాంతి బోర్డులో చేరడానికి కనీస సభ్యత్వ రుసుము లేదు" అని పేర్కొంది. "శాంతి, భద్రత, శ్రేయస్సు పట్ల లోతైన నిబద్ధతను ప్రదర్శించే భాగస్వామ్య దేశాలకు శాశ్వత సభ్యత్వం అందించేందుకే ఈ నిబంధన" అని వివరణ ఇచ్చింది. కాగా, శుక్రవారం నాడు ట్రంప్ ఈ బోర్డు సభ్యుల వివరాలను ప్రకటించారు. ఇందులో తన అల్లుడు జారెడ్ కుష్నర్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో, వ్యాపార భాగస్వామి స్టీవ్ విట్కాఫ్ వంటి అత్యంత సన్నిహితులకు చోటు కల్పించారు. గాజాలో భద్రతను పర్యవేక్షించి, హమాస్ స్థానంలో కొత్త పోలీస్ దళాన్ని ఏర్పాటు చేసేందుకు 'అంతర్జాతీయ స్థిరీకరణ దళం' ఏర్పాటు చేసి, దానికి యూఎస్ మేజర్ జనరల్ జాస్పర్ జెఫర్స్‌ను అధిపతిగా నియమించారు. దీంతో పాటు ఈజిప్ట్, ఖతార్, యూఏఈ, టర్కీ ప్రతినిధులతో కూడిన ఒక ప్రత్యేక సలహా మండలిని కూడా ఏర్పాటు చేశారు.

# తెలంగాణలో ప్రైవేట్ స్కూల్ ఫీజులకు కళ్లెం... త్వరలో కొత్త చట్టం

మొదటిపేజీ తరువాయి

తెలంగాణలోని ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. సామాన్య తల్లిదండ్రులపై భారం తగ్గించే లక్ష్యంతో రెండేళ్లకు ఒకసారి కేవలం 8 శాతం మాత్రమే ట్యూషన్ ఫీజు పెంచుకునేలా విధివిధానాలు ఖరారు చేసింది. ఈ మేరకు ప్రత్యేక చట్టాన్ని తీసుకురావడానికి కసరత్తు చేస్తోంది. ఈ అంశంపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సుల మేరకు విద్యా కమిషన్ "తెలంగాణ ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ స్కూల్ రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమిషన్ ముసాయిదా బిల్లు-2025"ను సిద్ధం చేసింది. పురపాలక ఎన్నికల తర్వాత జరిగే కేబినెట్ సమావేశంలో ఈ బిల్లును ఆమోదించి చట్టబద్ధత కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. నిబంధనల ప్రకారం, 8 శాతం కంటే ఎక్కువ ఫీజు పెంచాలనుకుంటే, ప్రభుత్వం ఏర్పాటు చేసే రాష్ట్రస్థాయి కమిషన్ నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి. అయితే, ప్రభుత్వ ప్రతిపాదనను ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఏటా ద్రవ్యోల్బణం 5-6 శాతం పెరుగుతోందని, టీచర్ల జీతాలు, భవనాల అద్దెలు ఏటా పెరుగుతున్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో రెండేళ్లకు ఒకసారి 8 శాతం పెంపు ఏమాత్రం గిట్టుబాటు కాదని స్పష్టం చేస్తున్నాయి. ఉన్నత విద్యా సంస్థల మాదిరిగా పాఠశాలల్లో యాజమాన్య కోటా వంటి అదనపు ఆదాయ మార్గాలు ఉండవని వారు గుర్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇతర రాష్ట్రాల్లో ఉన్నట్లుగా ఏటా ఫీజులు పెంచుకునే అవకాశం కల్పించాలని యాజమాన్యాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ విషయంపై చర్చించేందుకు త్వరలోనే మంత్రివర్గ




ఉపసంఘంతో ప్రైవేట్ పాఠశాలల ప్రతినిధులు భేటీ కానున్నారు. అటు తల్లిదండ్రులకు ఉపశమనం, ఇటు విద్యాసంస్థల మనుగడ మధ్య ప్రభుత్వం ఎలాంటి మధ్యేమార్గం కనుగొంటుందనేది ఆసక్తికరంగా మారింది.

# ఏపీ సమాచార కమిషన్‌కు కొత్త సారథులు... చీఫ్ కమిషనర్‌గా వజ్జా శ్రీనివాసరావు

**ఆర్టీఐ కమిషన్‌కు నూతన నియామకాలు.. ఐదుగురు కమిషనర్ల ఎంపిక**

**ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్**

**ముఖ్యమంత్రి నేతృత్వంలోని కమిటీ సిఫార్సులకు గవర్నర్ ఆమోదం**

**నూతన కమిషనర్లు మూడేళ్లు లేదా 65 ఏళ్ల వయసు వరకు పదవిలో కొనసాగింపు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార హక్కు (ఆర్‌టీఐ) కమిషన్‌కు ప్రభుత్వం కొత్త సారథులను నియమించింది. ప్రధాన సమాచార కమిషనర్‌గా (సీఐసీ) ప్రముఖ న్యాయవాది వజ్జా శ్రీనివాసరావును ఎంపిక చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ నేడు ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీనివాసరావుతో పాటు మరో నలుగురిని సమాచార కమిషనర్లుగా నియమించారు. వీరిలో వి. శరత్ చంద్ర కల్యాణ చక్రవర్తి, గాజుల ఆదెన్న (అనంతపురం), ఒంటేరు రవిబాబు (కడప), పరవాడ సింహాచలం నాయుడు (విశాఖపట్నం) ఉన్నారు. నియమితులైన వారంతా న్యాయవాద వృత్తికి చెందిన వారు కావడం గమనార్హం. ఈ కొత్త కమిషనర్లు మూడేళ్ల పాటు లేదా వారికి 65 ఏళ్లు వచ్చే వరకు (ఏది ముందైతే అది) పదవిలో కొనసాగుతారు. ముఖ్యమంత్రి అధ్యక్షతన, మంత్రులతో కూడిన సెలెక్షన్ కమిటీ చేసిన సిఫార్సులకు గవర్నర్ ఆమోదం తెలపడంతో ప్రభుత్వం ఈ నియామకాలను ఖరారు చేస్తూ గెజిట్ విడుదల చేసింది. ప్రస్తుతం కమిషన్‌లో ముగ్గురు సభ్యులు ఉండగా, తాజా నియామకంతో కమిషన్ బలం గణనీయంగా పెరిగింది. ఈ నియామకాలతో సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తుల పరిష్కారం వేగవంతం అవుతుందని, ప్రభుత్వ కార్యకలాపాల్లో పారదర్శకత మరింత పెరుగుతుందని అధికార వర్గాలు భావిస్తున్నాయి.

# భారత్‌లో టీ20 ప్రపంచకప్.. పాక్ సంతతి ఆటగాళ్ల వీసాలపై రంగంలోకి దిగిన ఐసీసీ

**భారత్‌లో జరిగే టీ20 ప్రపంచకప్‌కు ఐసీసీ ముందస్తు ఏర్పాట్లు**

**వివిధ దేశాల తరఫున ఆడుతున్న పాక్ సంతతి ఆటగాళ్ల వీసాలపై దృష్టి**

**ఇంగ్లండ్, నెదర్లాండ్స్ ఆటగాళ్లకు ఇప్పటికే వీసాలు మంజూరు**

**మిగతా వారికి వచ్చే వారం అపాయింట్‌మెంట్లు ఖరారు**

**జనవరి 31 లోగా ప్రక్రియ పూర్తి చేసేందుకు ఐసీసీ చర్యలు**

భారత్‌లో జరగనున్న టీ20 ప్రపంచకప్‌కు సంబంధించి ఐసీసీ కీలక చర్యలు చేపట్టింది. టోర్నీలో పాల్గొనే వివిధ దేశాల జట్లలో ఉన్న పాకిస్థాన్ సంతతికి చెందిన 42 మంది ఆటగాళ్లు, అధికారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వీసాలు అందేలా చూస్తోంది. చివరి నిమిషంలో తలెత్తే సమస్యలను నివారించేందుకే ఐసీసీ ఈ బాధ్యతను తీసుకుంది. ఇంగ్లండ్ జట్టులోని పాక్ సంతతికి చెందిన స్పిన్నర్లు ఆదిల్ రషీద్, రెహాన్ అహ్మద్, పేసర్ సాకిబ్ మహమూద్‌లకు ఇప్పటికే వీసాలు మంజూరైనట్లు మీడియా వర్గాలు తెలిపాయి. వీరితో పాటు కెనడా సహాయక సిబ్బందిలోని షా సలీం జాఫర్‌కు కూడా క్లియరెన్స్ లభించింది. అమెరికా జట్టులో అలీ ఖాన్, షాయన్ జహంగీర్, నెదర్లాండ్స్‌లో జుల్ఫికర్ సాకిబ్ వంటి పాక్ మూలాలున్న ఆటగాళ్లు ఉన్నారు. ప్రస్తుతం యూఏఈ, అమెరికా, ఇటలీ, బంగ్లాదేశ్, కెనడా జట్లలోని పాక్ జాతీయత లేదా సంతతికి చెందిన మిగతా ఆటగాళ్లు, అధికారుల వీసాల ప్రక్రియ కొనసాగుతోంది. వచ్చే వారం ఆరంభంలోనే వీరికి వీసా అపాయింట్‌మెంట్లు ఖరారు కావడంతో, ప్రక్రియ చివరి దశకు చేరుకున్నట్లు తెలుస్తోంది. వీసాల జారీకి ఈ నెల 31ని గడువుగా నిర్ణయించారు. సాధారణంగా పాకిస్థాన్ సంతతికి చెందిన వారు భారత వీసా కోసం దరఖాస్తు చేసుకుంటే ఎక్కువ పరిశీలన ఉంటుంది, ప్రక్రియ ఆలస్యమవుతుంది. ఈ నేపథ్యం లోనే ఐసీసీ ముందుగానే రంగంలోకి దిగింది.



ప్రపంచవ్యాప్తంగా పలు నగరాల్లోని భారత హైకమిషన్లతో ఐసీసీ నిరంతరం సంప్రదింపులు జరుపుతోంది. ఫిబ్రవరి 7న టోర్నమెంట్ ప్రారంభమయ్యే నాటికి లాజిస్టిక్స్ పరంగా అన్ని జట్లు సన్నద్ధంగా ఉండేలా చూడటమే లక్ష్యంగా ఐసీసీ శ్రమిస్తోంది.

# ఆయన బెంగళూరులో ఉంటే అదే రాజధాని అవుతుందా?: సీఎం చంద్రబాబు

**ఎన్టీఆర్ 30వ వర్ధంతి సభలో నివాళు లర్పించిన సీఎం చంద్రబాబు**

**ఎన్టీఆర్ సంక్షేమ బాటలోనే కూటమి ప్రభుత్వం పయనిస్తోందని వెల్లడి**

**ఏపీ రాజధాని అమరావతే అని ఉద్ఘాటన**

**గత ప్రభుత్వ పాలనపై తీవ్ర విమర్శలు, 'క్రెడిట్ చోరీ' ఆరోపణల ఖండన**

**2027 జూన్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని స్పష్టం**

**రాష్ట్రంలో రౌడీయిజం, అరాచకాలను ఉపేక్షించబోమని హెచ్చరిక**

ముఖ్యమంత్రి ఎక్కడ ఉంటే అదే రాజధాని అవుతుందా? మరి ఆయన (జగన్) ఎక్కువగా బెంగళూరులో ఉండేవారు, అటు వంటప్పుడు దాన్నే రాజధానిగా ప్రకటించాల్సింది అంటూ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర స్థాయిలో వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రాజధాని విషయంలో గత పాలకులు సృష్టించిన గందరగోళానికి ప్రజలు సార్వత్రిక ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పారని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు 30వ వర్ధంతి సందర్భంగా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఏపీ రాజ ధాని అమరావతే రాజధానిపై ఐదేళ్లుగా నెలకొన్న అనిశ్చితికి తెరపడిందని చంద్రబాబు స్పష్టం చేశారు. "గత ఐదేళ్లుగా మన రాజధాని ఏదో చెప్పుకోలేని దుస్థితిలో బతికాం. మూడు రాజధానులంటూ గందరగోళం సృష్టించారు. కానీ ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. మూడు రాజధానుల నినాదం ఎక్కడైతే బలంగా వినిపించారో, అక్కడి ప్రజలు కూడా ఎన్డీయే అభ్యర్థులనే గెలిపించారు. ఇకపై ఎలాంటి అనుమానాలకు తావులేదు. ఎవరైనా ఏపీ రాజధాని ఏది అని అడిగితే, మనమంతా గర్వంగా, కాలర్ ఎగరేసి 'అమరావతి' అని చెప్పుకుందాం. ఇది మనందరి రాజధాని, ప్రజా రాజధాని, దేవతల రాజధాని" అని చంద్రబాబు ఉద్ఘాటించారు. యుగపురుషుడికి నివాళి ఎన్టీఆర్ తెలుగు జాతి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే ఏకైక నాయకుడని చంద్రబాబు కొనియాడారు. "ఎన్టీఆర్ మనకు భౌతికంగా దూరమై 30 ఏళ్లు గడిచినా, ఆయన స్ఫూర్తి మనతోనే ఉంది. ఒకప్పుడు మదరాసీలుగా పిలవబడిన తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఆయన ఎవరెస్ట్ శిఖరమంత ఎత్తుకు తీసుకెళ్లారు. పార్టీ స్థాపించిన కేవలం 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి చరిత్ర సృష్టించిన యుగపురుషుడు ఆయన. విద్యావంతులను, మేధావులను రాజకీయాల్లోకి ఆహ్వానించి సామాజిక న్యాయానికి పెద్దపీట వేశారు" అని చంద్రబాబు గుర్తుచేసుకున్నారు. ఎన్టీఆర్ బాటలోనే సంక్షేమం ఎన్టీఆర్ ప్రారంభించిన సంక్షేమ పథకాలే తమ ప్రభుత్వానికి స్ఫూర్తి అని చంద్రబాబు తెలిపారు. "ఆనాడు ఆయన రూ.2కే కిలో బియ్యం ఇచ్చి దేశంలో ఆహార భద్రతకు నాంది పలికారు. నేడు మేము అన్న క్యాంటీన్ల ద్వారా రూ.5కే నాణ్యమైన భోజనం అందిస్తున్నాం. ఆయన రూ.35తో ప్రారంభించిన పింఛనును ఇప్పుడు రూ.4 వేలకు పెంచి గౌరవంగా అందిస్తున్నాం. ఆయన చూపిన బాటలోనే పేదలకు పక్కా ఇళ్లు నిర్మిస్తున్నాం. ఇటీవల 3 లక్షల గృహ ప్రవేశాలు చేయించాం, ఉగాది నాటికి మరో 5 లక్షల గృహ ప్రవేశాలు చేయిస్తాం" అని వివరించారు. భూ హక్కులకు తిరుగులేని భరోసా ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించడమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. "గత ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం. నాడు ఎన్టీఆర్ భూ రికార్డుల్లో పారదర్శకత కోసం మునసబు, కరణం వ్యవస్థను రద్దు చేస్తే, గత పాలకులు కొత్త అధికారులను సృష్టించి ప్రజల ఆస్తులు కొట్టేయాలని చూశారు. వారి కుట్రలను భగ్నం చేశాం. రాజముద్రతో కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు అందిస్తున్నాం. రీ-సర్వేను పక్కాగా పూర్తిచేసి, బ్లాక్ చైన్, క్యూఆర్ కోడ్ టెక్నాలజీతో భూ రికార్డులను ఎవరూ ట్యాంపర్ చేయకుండా పటిష్టమైన భద్రత కల్పిస్తాం" అని ఆయన హామీ ఇచ్చారు. అభివృద్ధి, పెట్టుబడులే లక్ష్యం రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆకర్షించడమే తమ లక్ష్యమని చంద్రబాబు అన్నారు. "దేశంలోకి వస్తున్న పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వస్తున్నాయి. నిన్ననే కాకినాడలో ఏఎమ్ గ్రీన్ అమోనియా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశాం. ఇదీ తెలుగువారి సత్తా. కానీ కొందరు దీన్ని కూడా 'క్రెడిట్ చోరీ' అని విమర్శిస్తున్నారు. భోగాపురం విమానాశ్రయం కోసం మేము 2,500 ఎకరాలు సేకరిస్తే, గత ప్రభుత్వం ఐదేళ్లు దాన్ని పక్కన పడేసింది. అమరావతిని స్మశానం అన్నారు. వారి క్రెడిట్ అంతా ఇసుక, మద్యం, మైనింగ్, డ్రగ్స్, గంజాయి మాత్రమే" అని ఆయన విమర్శించారు. జలయజ్ఞానికి పునరంకితం ఎన్టీఆర్ స్ఫూర్తితోనే సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. "ఎన్టీఆర్ హయాంలో తెలుగుగంగ, గాలేరు-నగరి వంటి ప్రాజెక్టులకు పునాది పడింది. మేము అదే స్ఫూర్తితో రాష్ట్రాన్ని జలకళతో నింపుతాం. ఈ ఏడాదిలోనే వెలుగొండ, ఉత్తరాంధ్ర ప్రాజెక్టులను పూర్తి చేసి చూపిస్తాం. 2027 జూన్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. శ్రీకాకుళంలోని వంశధార నుంచి నెల్లూరు లోని పెన్నా వరకు నదులను అనుసంధానం చేసి ప్రతి ఎకరాకు నీళ్లిస్తాం" అని ప్రకటించారు. శాంతిభద్రతలపై ఉక్కుపాదం రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని చంద్రబాబు హెచ్చరించారు. "రాష్ట్రంలో ఫ్యాక్షన్ రాజకీయాలను టీడీపీ అంతం చేసింది. ఇప్పుడు కొంతమంది పొలిటికల్ రౌడీలు తయారయ్యారు. ముఖ్యంగా పల్నాడులో గిల్లికజ్జాలు పెట్టుకుని రెచ్చగొడుతున్నారు. ఇలాంటివి మా దగ్గర నడవవు. నా దగ్గర తోక తిప్పలేరు. రాజకీయ ముసుగులో అరాచకాలకు పాల్పడితే ఊరుకునే ప్రసక్తే లేదు. సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననానికి పాల్పడితే పట్టుకొచ్చి బట్టలూడదీస్తాం. పల్నాడును ప్రక్షాళన చేసి శాంతియుత ప్రాంతంగా మారుస్తాం" అని తీవ్ర స్వరంతో హెచ్చరించారు. కార్యకర్తలే బలం.. కేంద్రంతో సమన్వయం కోటి మంది కార్యకర్తలున్న టీడీపీకి దేశంలో ఏ పార్టీకి లేనంత బలముందని చంద్రబాబు అన్నారు. "కష్టకాలంలో జై టీడీపీ, జై సీబీఎన్ అని నినదించిన కార్యకర్తలకు నా జీవితాంతం రుణపడి ఉంటాను. వారిని గౌరవంగా చూసుకునే బాధ్యత నాది" అని భరోసా ఇచ్చారు. జాతీయ రాజకీయాల్లో టీడీపీ ఎప్పుడూ కీలక పాత్ర పోషించిందని, ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నారని, తాము కూడా కేంద్రానికి అదే స్థాయిలో సహకరిస్తామని తెలిపారు. "దేశం బాగుండాలి, రాష్ట్రం ముందుండాలి, తెలుగుజాతి అన్నింటా ముందుండాలన్నదే నా ఆకాంక్ష" అని తన ప్రసంగాన్ని ముగించారు.



# బాంబు బెదిరింపు... ఇండిగో విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్

**ఇండిగో విమానానికి బాంబు బెదిరింపుతో కలకలం**

**ఢిల్లీ నుంచి బాగ్డోగ్రా వెళుతుండగా లక్నోకు మళ్లింపు**

**విమానం టాయిలెట్‌లో టిష్యూ పేపర్‌పై బెదిరింపు నోట్**

**ప్రయాణికులందరూ సురక్షితంగా ఉన్నారని వెల్లడి**

**బాంబ్ స్క్వాడ్‌తో విమానంలో విస్తృత తనిఖీలు**

ఇండిగో విమానంలో బాంబు ఉందంటూ వచ్చిన బెదిరింపుతో తీవ్ర కలకలం రేగింది. ఢిల్లీ నుంచి బెంగాల్ లోని బాగ్డోగ్రా వెళుతున్న విమానాన్ని అత్యవసరంగా లక్నోకు మళ్లించారు. ఈ ఘటన ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. ఆ సమయంలో విమానంలో ప్రయాణికులు, సిబ్బందితో సహా మొత్తం 238 మంది ఉన్నారు. వివరాల్లోకి వెళితే, ఇండిగో విమానం 6జు-6650 ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బాగ్డోగ్రాకు బయలుదేరింది. విమానం గాల్లో ఉండగా, టాయిలెట్‌లోని ఒక టిష్యూ పేపర్‌పై బాంబు ఉన్నట్లు చేతితో రాసిన బెదిరింపు నోట్‌ను సిబ్బంది గుర్తించారు. వెంటనే పైలట్ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ ని ఉదయం 8:46 గంటలకు అప్రమత్తం చేశారు. అధికారుల సూచన మేరకు విమానాన్ని సమీపంలోని లక్నో విమానాశ్రయానికి మళ్లించారు. ఉదయం 9:17 గంటలకు విమానం లక్నోలో సురక్షితంగా ల్యాండ్ అయింది. అనంతరం విమానాన్ని వెంటనే ఐసోలేషన్ బేకు తరలించి ప్రయాణికులందరినీ సురక్షితంగా కిందకు దించారు. సమాచారం అందుకున్న బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, సీఐఎస్ఎఫ్ బృందాలు విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నాయి. ప్రయాణికులు, సిబ్బంది అందరూ సురక్షితంగా ఉన్నారని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై ఇండిగో ఎయిర్‌లైన్స్ స్పందించింది. ప్రయాణికుల భద్రతకు తాము అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, దర్యాప్తు సంస్థలకు పూర్తిగా సహకరిస్తున్నామని తెలిపింది. ప్రయాణికులకు తాత్కాలికంగా అసౌకర్యం కలగకుండా ఆహారం, ఇతర ఏర్పాట్లు చేస్తున్నామని సంస్థ ప్రతినిధి వివరించారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.



# ఆలయానికి రూ. కోటి విలువైన స్థలాన్ని విరాళంగా ఇచ్చిన జీఎంఆర్ అధినేత

**రాజాం వాసవి ఆలయానికి కోటి విలువైన స్థలం విరాళం**


**జీఎంఆర్ అధినేత గ్రంధి మల్లికార్జునరావు ఉదారత**

**భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిర్మాణ పనుల పురోగతిపై సమీక్ష**

**సంక్రాంతి సందర్భంగా 8 వేల మందికి వస్త్రాల పంపిణీ**

**40 మంది విద్యార్థులను దత్తత తీసుకున్న జీఎంఆర్ ఫౌండేషన్**

ప్రముఖ వ్యాపారవేత్త, జీఎంఆర్ గ్రూప్ అధినేత గ్రంధి మల్లికార్జునరావు తన సొంత జిల్లాలో భారీ విరాళం ప్రకటించారు. విజయనగరం జిల్లా రాజాంలోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయానికి రూ. కోటి విలువైన 19 సెంట్ల స్థలాన్ని వితరణగా అందించారు. శనివారం తన భార్య వరలక్ష్మితో కలిసి ఆలయాన్ని సందర్శించిన ఆయన, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థలానికి సంబంధించిన దస్తావేజులను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ పర్యటనలో భాగంగా జీఎంఆర్ సంస్థ నిర్మిస్తున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనుల పురోగతిని మల్లికార్జునరావు సమీక్షించారు. టెర్మినల్ భవనం, రన్‌వే, ప్రయాణికుల సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, పనుల నాణ్యతపై అధికారులతో చర్చించారు. వ్యాపార కార్యకలాపాలతో పాటు జీఎంఆర్ గ్రూప్ సేవా కార్యక్రమాల్లోనూ ముందుంటుంది. ప్రతి ఏటా సంక్రాంతికి తన స్వస్థలానికి వచ్చే మల్లికార్జునరావు, ఈసారి కూడా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. పండుగ సందర్భంగా సుమారు 8 వేల మందికి రూ. 64 లక్షల విలువైన వస్త్రాలను పంపిణీ చేశారు. దీంతో పాటు జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ద్వారా రాజాం ప్రాంతానికి చెందిన 40 మంది నిరుపేద బాలలను దత్తత తీసుకున్నారు. ఈ విద్యార్థుల చదువుకు అయ్యే పూర్తి ఖర్చును ఫౌండేషన్ భరిస్తుందని ఆయన తెలిపారు.



# మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

తుర్కపల్లి ,జనవరి 18: గోల్కొండ

తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన పెండెం రవీందర్ నేత మరణించడంతో ఆయన కుటుంబానికి గ్రామ యువకుడు బోగీకర్ శ్రీను 25 కిలోల బియ్యాన్ని కుటుంబ సభ్యులకు అందజేసి పరామర్శించారు ఈ కార్యక్రమంలో 8వ వార్డు సభ్యురాలు తరుణ్ సుమని శ్రీహరి, పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు పెండెం జ్ఞానేశ్వర్ ,బలరాం, రాములు, శంకర్, బాలరాజు, కృష్ణ ,ఆకుల భాస్కర్, సాయి, నవీన్, విశాల్, తదితరులు పాల్గొన్నారు



# ఇబ్రహీంపూర్ పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తుర్కపల్లి ,జనవరి 18: గోల్కొండ



తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామ పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీఎఫ్ఓ సుధాకర్ రెడ్డి కోరారు. ఆదివారం తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామ ఫారెస్ట్ ప్రాంతంలో పులి సంచారం చేసి గ్రామానికి చెందిన రైతు మాటూరి కృష్ణ బావి వద్ద ఒక లేగ దూడను చంపి, మరొక చిన్న లేగ దూడను పులి అపహరించుకు పోయిందని తెలియడంతో ఆయన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలి ంచారు. పులి సంచరించినట్లు నిర్ధారించినట్లు తెలిపారు. 24 గంటలు వరకు తమ సిబ్బంది చుట్టుపక్కల ఫారెస్ట్ లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చుట్టుపక్కల గ్రామస్తులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, తమ వ్యవసాయ బావుల వద్ద ఉన్న పశువులను ,మేకలను తమ ఇంటి వద్దకు తీసుకొని వెళ్లి కట్టేసుకోవాలని అన్నారు. ఒంటరిగా బావుల వద్దకు వెళ్లవద్దని, గుంపులుగా వెళ్లాలని అన్నారు. బావుల వద్ద వ్యవసాయ పొలాలకు కరెంటు షార్ట్ లు పెట్టవద్దని ఈవిధంగా పెట్టినచో కరెంటు షార్ట్కు పులి చనిపోవడం జరుగుతుందని అది చనిపోతే అట్టి రైతులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. టైగర్ను రక్షించే బాధ్యత అధికారులతో పాటు ప్రజల పైన కూడా ఉందని అన్నారు. చుట్టుపక్కల ప్రాంత ప్రజలు రాత్రి సమయాల్లో ఒంటరిగా బావుల వద్దకు, పరిసర ప్రాంతాలకు వెళ్ళవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో రేంజ్ ఆఫీసర్ రమేష్ నాయక్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ జావిద్ హుస్సేన్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శాలిని, శేఖర్ రెడ్డి, పార్వతి, ఎల్లేశం ,ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు నర్మదా, శ్రీనివాస్, మల్లేశం, లిఖిత, పురుషోత్తం పాల్గొన్నారు



# తాడి చెట్టు మీద నుండి కింద పడి గీతా కార్మికుడికి తీవ్ర గాయాలు

## చికిత్స నిమిత్తము నల్లగొండ హాస్పటల్ కు తరలింపు

## కుటుంబాన్ని ప్రభుత్వమే అదుకోవాలి

జనవరి 18: గోల్కొండ రామన్నపేట ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలో కోమ్మాయిగూడెం గ్రామానికి చెందిన వీరమల్ల శంకరయ్య తండ్రి పాప య్య వృత్తిలో భాగంగా శనివారం సాయంత్రం తాడి చెట్టు ఎక్కుతుండగా మధ్యలో కాలు జారీ కింద పడటంతో తీవ్ర గాయాల య్యాయి. వెంటనే సమాచారం అందుకున్న చుట్టుపక్కల వారు హుటాహుటిన రామన్న పేట ఏరియాఆస్పత్రికి తరలించ గా తీవ్ర గాయాలు అయినందున నల్లగొండ హాస్పటల్ కు తరలించడం జరిగింది.ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నది.కానీ ఇంటికి పెద్ద దిక్కు అయిన గీత కార్మికుడు, రెక్కాడితే గానీ డొక్కాడని కుటుంబం రోడ్డున పడింది.వీరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



# ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు ,రక్త దానశిభిరం ,అన్నదాన కార్యక్రమం





జనవరి 18: గోల్కొండ శేరి లింగంపల్లి ప్రతినిధి(అశోక్)

ఆదివారం రోజు డా. పద్మశ్రీ నటసార్వభౌమ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోనీ మియాపూర్ డివిజన్ పరిధిలోని సోనీ గార్డెన్స్ లో శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎన్టీఆర్ అభిమానులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం , అన్నదానం కార్యక్ర మంలో పాల్గొన్న ఏఐసీసీ కార్యదర్శి ఒరిస్సా రాష్ట్ర ఇంచార్జి జెట్టి కుసుమ కుమార్, పీసిసి ప్రధాన కార్యదర్శి , శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జి శ్రీ జగదీశ్వర్ గౌడ్, యంబిసి చైర్మన్ జెరిపేటి జైపాల్, కమ్మ సంఘాల సమాఖ్య గౌరవ సలహాదారులు కలగర శ్రీనివాసరావు, అధ్యక్షులు బొడ్డు రవిశంకర్, ప్రధాన కార్యదర్శి గంగవరపు రామకృష్ణ ప్రసాద్, వినోద్ రావు, మాజీ కార్పొరేటర్ యం భానుప్రసాద్, వురిటి వెంకట్ రావు, నల్ల సంజీవరెడ్డి, నడిమిటి కృష్ణ, శిరీష సత్తూర్ తదితరులు పాల్గొని యన్ టి ఆర్ విగ్రహం కి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజ కవర్గ వ్యాప్తంగా ఉన్న యన్ టి ఆర్ అభిమానులు పాల్గొని ఉత్సాహంగా 101 యూనిట్ల రక్తదానం చేయడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమంలో 1500 మంది అభిమానులకు అన్నదాన కార్యక్ర మం నిర్వహించడం జరిగింది. వక్తలు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు సినీరంగంలో సమాజ నిర్మాణానికి దోహదపడే సినిమాల ద్వారా, రాజకీయాల్లో సంచలనాత్మక మార్పులు, బి సిల కి రాజ్యాధికారం లో భాగస్వాములను చేసిన తీరు బృహత్కరమైన వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని శేరిలింగంపల్లి నియోజకవర్గం లో ఎన్టీఆర్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంను శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు మన్నేపల్లి సాంబశివరావు, కాపూరి ప్రసాద్, మధు, రాజేంద్ర ప్రసాద్, ఆనంద రావు, సురేష్ తదితరుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

# రామన్నపేటలో ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

## చిత్రపటానికి నివాళులు, ఏరియా హాస్పిటల్‌లో రోగులకు పండ్ల పంపిణీ

జనవరి 18: గోల్కొండ రామన్నపేట ప్రతినిధి

విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 30వ వర్ధంతి వేడు కలను రామన్నపేట పట్టణంలో తెలుగు దేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రప టానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం రామన్నపేట పట్టణంలోని ఏరియా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేసి మానవతను చాటారు.ఈ కార్యక్ర మంలో టిడిపి రామన్నపేట మండల నాయకులు ఎం. ఫజల్, బత్తుల సత్తయ్య మాట్లాడారు. ఎన్టీఆర్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించడంతోనే పేదలకు నిజమైన స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు లభించాయని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వంటి వెనుకబడిన వర్గాలకు రాజకీయాల్లో సముచిత అవకాశాలు కల్పించిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు.తెలుగుదేశం పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారం లోకి రావడం చరిత్రగా నిలిచిందని, తన సమర్థవంతమైన పాలనతో అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి పేదల దేవుడిగా ఎన్టీఆర్ ప్రజల హృదయాల్లో నిలిచారని అన్నారు. రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం,మండల వ్యవస్థ ఏర్పాటు, ఆడపిల్లలకు ఆస్తిలో సమాన హక్కు చట్టం వంటి సంస్కరణలు నేటికీ కొనసాగు తున్నాయంటే అదే ఎన్టీఆర్ గొప్పతనమని స్పష్టం చేశారు.ఎన్టీఆర్ ఆశయాలను ముం దుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కార్యకర్తలు అంకిత భావంతో పని చేయాలని పిలుపుని



చ్చారు.ఈ కార్యక్రమంలో ఎం.ఏ. ఫజల్ బేగ్, బత్తుల సత్తయ్య, పోచబోయిన మల్లేశం,ఉప్పల ప్రభాకర్,ఉప్పల సత్య నారాయణ, గంజి వీరయ్య, కట్ట మహేం దర్, ఎండి సువియాన్,లింగస్వామి తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజా డాక్టర్.జిల్లెల.మాధవ రెడ్డి సేవలు చిరస్మరణీయం

జనవరి 18: గోల్కొండ వనపర్తి జిల్లా ప్రతినిధి.

వనపర్తి జిల్లా,గోపాల్ పేట్ మండలం, జయన్న తిరుమలాపురం గ్రామంలో, సాధారణ వ్యవసాయ కుటుంబానికి చెందిన పాపిరెడ్డి దుర్గమ్మల పుణ్య దంప తులకు జన్మించిన పేదల డా. జి.మాధవ రెడ్డి, వ్యవసాయ కుటుంబంలో జన్మించి వనపర్తి పట్టణ కేంద్రంలో చదువుకొని పై చదువులు కొరకై హైదరాబాద్ సిటీ కాలేజీలో చదువుతూ ఉన్నతమైన ర్యాంకులు సాధించడం వారి సొంతం. వారు కష్టపడి ఎం.బి.బి.ఎస్ గాంధీ కాలేజ్ లో పూర్తి చేసి నిరుపేద ప్రజలు ఉన్న పాలెం పి.హెచ్.సి లో మూడు సంవత్స రాలు వైద్య సేవలు అందించడం జరి గింది. ఇన్ సర్వీస్ లో ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఎం.స్ జనరల్ సర్జన్ కోర్స్ పూర్తి చేశారు. ఎం.సి.హెచ్ పూర్తి చేసి అంచలంచెలుగా ఎదుగుతూ ప్రొఫెసర్ గా,ప్రముఖ న్యూరో సర్జన్ గా,రాష్ట్రంలో గుర్తించబడడం జరిగింది. విదేశాల్లో ఇరాన్,జాంబియా దేశాలలో కూడా తన వైద్య సేవలను అందించి అక్కడి ప్రజల మన్నలను పొంది స్వదేశం పై అభిమానంతో తిరిగి మన రాష్ట్రానికి వచ్చి వైద్య సేవలు పేద ప్రజలకు అందించడం జరిగింది.శనివారం రోజు హైదరాబాదు నుండి బస్సుకు వచ్చి గాంధీ చౌక్ లో దిగి, సైకిల్ షాప్ వద్ద కూర్చొని ఎంతోమంది రోగి గ్రస్తులకు ఉచితంగా వైద్యం అందిస్తూ తన వెంట తెచ్చుకున్న మందులను పేద ప్రజలకు ఉచితంగా అందించేవారు.ఆదివారం మధ్యాహ్నం వనపర్తి పట్టణ కేంద్రంలో ఉన్న శ్రీరామ టాకీస్ ఎదురుగా ఉన్న పుట్టపర్తి సాయి బాబా ఆలయంలో టోకెన్లు తీసుకున్న 150 మంది రోగిగ్రస్తులకు వైద్యం అందించి సాయంకాలం 4:00 గంటల కుమల్లీ బస్సు ఎక్కి హైదరాబాద్ వెళ్లేవారు. వారి సేవలను గుర్తు చేసుకుంటూ వారి నిలువెత్తు నిదర్శనం గల విగ్రహాన్ని జయన్న తిరుమలాపురం క్రాస్ రోడ్ వద్ద 17/ 01/2026 రోజు విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. 19/01/2026 రోజున వారి వర్ధంతి సందర్భంగా వారి సేవలను చిరస్మరణ్యంగా గుర్తు చేసుకు ంటూ వారికి ఘనంగా నివాళులర్పిస్తూ డా.మాధవరెడ్డి మెమోరియల్ ఇన్విటేషన్ ఫుట్ బాల్ టోర్నమెంట్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన టీమ్ లను ఆహ్వానిస్తూ వనపర్తి పట్టణ కేంద్రంలోని పాలిటెక్నికల్ కళాశాల మైదానంలో 19,20,21 తేదీలలో టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది. వన పర్తి నియోజకవర్గ ప్రాంత ప్రజలు, క్రీడాభిమానులు, యువకులు అందరూ ఈ టోర్నమెంట్ కార్యక్ర మంలో పాల్గొని పేదల డా.జి. మాధవ రెడ్డి కి నివాళులర్పిస్తూ ఇన్విటేషన్ ఫుట్ బాల్ టోర్నమెంట్ ను విజయవంతం చేయగలరని మనవి. టోర్నమెంట్ ప్రారంభకులు వాకిటి శ్రీహరి క్రీడల,పశుసం వర్ధక శాఖ మంత్రివర్యులు, కె.శివ సేన రెడ్డి రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, డా.జి.చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణా ళిక సంఘం ఉపాధ్యక్షులు, డా. మల్లు రవి నాగర్ కర్నూలు పార్ల మెంట్ సభ్యులు, టి.మేఘరెడ్డి వనపర్తి నియోజకవర్గ శాసన సభ్యులు, టోర్నమెంట్ కు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పి.సునీతరెడ్డి గారు పాల్గొంటారు.



# పద్మశ్రీ నందమూరి తారక రామారావు 30వ,వర్ధంతి

### పలుస.శంకర్ గౌడ్ జిల్లా సాహితి కళ వేదిక అధ్యక్షులు

**జనవరి 18: గోల్కొండ .వనపర్తి జిల్లా ప్రతినిధి.**

ఎన్టీఆర్ మన నుండి దూరమై 30 సంవత్సరాలయింది,ఎన్టీఆర్ విజయాలు భూమి మీద జీవించిన,ఏ మానవునికి అనితర సాధ్యం జిల్లా స్థాయితి కళ అలా వేదిక అధ్యక్షులు పలుస. శంకర్ గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ,రామారావు గారి జీవితం తెలుగు ప్రజలకు ఆదర్శనీయకం.సినీ రంగంలో పౌరాణిక చిత్రాల్లో మహాభారతంలో శ్రీకృష్ణుడిగా, రామాయణంలో శ్రీరాముడుగా,ఏ పాత్ర అయినా భగవంతుని మరిపించిన మహానటుడు ఏ నటుడుకి సాధ్యం కానీ పాత్రలు చేసి మెప్పించిన నటుడు నెగిటివ్ పాత్రలో కూడా రాజసం పండించిన సీతారామ కళ్యాణం లో రావణాసుడు పాత్ర వేసి మెప్పించిన నటుడు కులవృద్ధుడైన భీష్ముని పాత్ర వేసి కూడా వేసి మెప్పించిన నటుడు ఏ పాత్ర అయినా అన్నగారిని చూసి దేవుడు ఇలా ఉంటాడని తెలుగు ప్రజలు భావించారు. రాజకీయరంగంలో పెను విప్లవత్మకమైన మార్పులకు నాంది పలికినారు 9 నెలలు పార్టీ పెట్టి ఎంతో కఠోర శ్రమతో ఏ నాయకునికి సాధ్యం కానీ విజయానందుకున్నారు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ప్రాంతీయ పార్టీలను ఏకం చేసి నేషనల్ ఫ్రంట్ గా ఏర్పాటు చేసి, వి.పి సింగ్ ని ప్రధానమంత్రిగా చేసిన నాయకుడు.అన్న గారు దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి సాధ్యం కానిది తెలుగు దేశం పార్టీ కేంద్రంలో ప్రతిపక్ష పార్టీ గా సేవలందించింది.దేశంలోని ప్రతి రాజకీయ పార్టీకి తెలుగుదేశం పార్టీ ఆదర్శం తెలుగుదేశం పార్టీ ఆవిర్భించినాకనే అతి సామాన్యునికి రాజకీయ పరిజ్ఞానం తెలియజేసినారు. బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్లతో రాజాధికారం దక్కించినారు తను మొదలుపెట్టిన రథయాత్రను సంక్షేమ పథకాలను ప్రతి రాజకీయ పార్టీ ఇప్పటికీ ఆదర్శంగా తీసుకుని పాటిస్తున్నారంటే అది ఎన్టీఆర్ అంటే తెలంగాణలో బడుగు బలహీన వర్గాలు బానిసత్వంతో అనగదొక్క పడుతుంటే నిజమైన స్వతంత్రం తెలంగాణలో పటేల్ పట్వారి వ్యవస్థను ఒక కలం పోటుతో రద్దుచేసి తెలంగాణ ప్రజలకు మరో అంబేద్కర్ అయినారు తెలంగాణ ప్రజల్లో దేవుడైనారు రామారావు గారి చరిత్ర రామాయణమంత ఉంటాది అన్నా అనే పదం అతని నుంచి పుట్టింది అన్నట్టు, ఆ పిలుపుకు అంత పవర్ ఉంది తెలుగు ప్రజల ఆరాధ దైవం అన్నగారి 30 వర్ధంతి ఎంతో బాధతో శ్రద్ధాంజలి ఘటిస్తూ మీరు ఏ లోకంలో ఉన్న మీ జ్ఞాపకాలు ఇప్పటికి చిరస్మరణీయం జోహార్ అన్నగారు అని పలుస శంకర్ గౌడ్ జిల్లా అధ్యక్షులు సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా ఒక ప్రకటనలో తెలిపారు.

# ఎన్టీఆర్ ను ప్రజలు మర్చిపోలేరు : తడక జగదీశ్వర్ గుప్తా





**జనవరి 18: గోల్కొండ సికింద్రాబాద్ ప్రతినిధి**



తెలుగు ప్రజల ఆరాధ్య నటుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏపీ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావును ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని సిద్దిపేట జిల్లా ఎన్టీఆర్ అభిమాన సంఘం అధ్యక్షుడు తడక జగదీశ్వర్ గుప్తా ఎన్టీఆర్ 30 వర్ధంతి పురస్కరించుకొని గాంధీ ఆస్పత్రి ఆవరణలో 1000 మంది పేదలకు ఆదివారం చికెన్ బిర్యాని తో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నటుడిగా ఎన్టీఆర్ సాధించలేని విజయాలు లేవని తన అద్భుత నటనతో లక్షలాది మంది ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు సీఎంగా ఆయన ఎన్నో సంక్షేమ పథకాలతో పేదల అభ్యున్నతికి పాటుపడ్డారని తెలంగాణలో పటేల్ పట్వారి వ్యవస్థ తీసివేసి బీద ప్రజలకు ఎంతో సేవ చేశారని మర్చిపోలేని మహానుభావుడని అన్నారు ప్రపంచంలో తెలుగువారికి గుర్తింపు తెచ్చిన ఘనత ఎన్టీఆర్ దే అని అన్నారు కూడు గూడు ఉండడానికి ఇల్లు పథకాలు బీదవారికి అందించిన ఘనత ఎన్టీఆర్ దే అని కొనియాడారు

# మునుగోడు టౌన్ క్రికెట్ టోర్నమెంట్ లో మునుగోడు విఐపి టీమ్ ఘన విజయం






### రన్నర్ గా నిలిచిన ఏంసిసి జట్టు

### మ్యాన్ ఆఫ్ ది సిరీస్ పెరుమాళ్ల ప్రణయ్ కుమార్

**జనవరి 18: గోల్కొండ మునుగోడు**

మునుగోడు మండల కేంద్రంలో మునుగోడు టౌన్ క్రికెట్ టోర్నమెంట్ ప్రశాంతంగా కొనసాగాయి.ఆదివారం ఫైనల్ మ్యాచ్ మునుగోడు విఐపి జట్టు మునుగోడు ఏంసీసీ జట్ల మధ్యలో జరిగిన మ్యాచ్ లో మునుగోడు విఐపి జట్టు విన్నర్ గా నిలిచి మొదటి బహుమతి పొందారు. రన్నర్ గా ఏంసీసీ జట్టు నిలిచి రెండవ బహుమతి పొందారు టోర్నమెంట్ లో బ్యాటింగ్ మరియు బౌలింగ్ లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన క్రీడాకారుడు పెరుమాళ్ళ ప్రణయ్ కుమార్ కు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అందుకున్నారు.సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహా గౌడ్ లు పాల్గొని విజేతలకు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి స్పాన్సర్ లతో,వార్డు సభ్యులు పందుల రంజిత్ పందుల రాజేష్,లతో కలిసి అందజేశారు.ఆర్గనైజర్స్ పాలకూరి మహేష్,పాలకూరి సాయి లతో పాటు యువకులను సన్మానించారు వార్డు సభ్యులు పందుల రంజిత్ ,క్రీడాకారులు పాల్గొన్నారు

# ప్రభుత్వం వెంటనే మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : చింతల యాదయ్య సిపిఎం పార్టీ జిల్లా నాయకులు

**జనవరి 18: గోల్కొండ ఘట్కేసర్ ప్రతినిధి**

మేడ్చల్ జిల్లా జిహెచ్ఎంసి ఉప్పల్ జోన్ ఘట్కేసర్ సిఐటియు ఆఫీసులో మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశం జరిగింది ఈ సమావేశానికి చింతల యాదయ్య ఉన్నికృష్ణ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ అక్షయపాత్ర సెంట్రలైజ్డ్ కిచెన్ సిస్టం రెండు నియోజకవర్గాలకు ఒకటి చొప్పున అప్పగించాలని సీఎం జీవో నెంబర్ 9 ని తీసుకొని వచ్చాడు ప్రైవేట్ సంస్థలకు అప్పచెప్పకుండా ఉన్నవారిని కొనసాగించాలని వారికి సరి అయిన పద్ధతిలో బిల్లులు ఇవ్వాలని మెను పెంచాలి అని వారు అన్నారు ఇంతకు ముందు కూకట్పల్లి లాంటి ప్రదేశాల్లో మధ్యాహ్న భోజన కార్మికులను తొలగించి ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పి వారి తోటి మధ్యాహ్న భోజనాన్ని పిల్లలకు సరఫరా చేస్తున్నారు దీనివలన ఒక వ్యాను అన్ని గ్రామాలను ట్రాన్స్పోర్ట్ ద్వారా తీసుకొచ్చి వేయడం ద్వారా భోజనం చల్లారి రుచికరమైన భోజనం పిల్లలకు అందడం లేదు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు వచ్చేనెల 12వ తారీకున జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల మీద రేపు మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఆఫీసులో కలెక్టర్ కు కార్మికుల సమస్యల మీద మెమొరాండం ఇస్తారని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు కవిత శ్రీనివాసు అనేక మంది కార్మికులు పాల్గొన్నారు



# ఛత్రపతి శివాజీ విగ్రహ స్థాపనకై ఘనంగా అవగాహన ర్యాలీ

**జనవరి 18: గోల్కొండ రామన్నపేట ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి రామన్నపేట పట్టణ కేంద్రంలో వినూత్నంగా ఏర్పాటు చేయనున్న చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటు విషయమై పట్టణంలోని అన్ని వర్గాల వారికి అవగాహన గురించి ఆదివారం యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఉదయం పాత బస్టాండులోని శ్రీ చెన్నకేశవ ఆలయ ప్రాంగణం నుండి సుభాష్ సెంటర్ వరకు పాదయాత్రగా బయలుదేరి పట్టణ కేంద్రం రహదారి మార్గం గుండా శివాజీ మహారాజ్ కి జై అనే నినాదాలతో గర్జించుకుంటూ దిగ్విజయంగా శివాజీ విగ్రహ అవగాహనా ర్యాలీని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యువత భారీ ఎత్తున తరలివచ్చి ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. పాదయాత్ర సుభాష్ సెంటర్ కు చేరుకున్న అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ రానున్న ఫిబ్రవరి నెల 19వ తారీఖు వరకు శివాజీ మహారాజ్ విగ్రహానికి సంబంధించిన శంకుస్థాపన పనులను ప్రారంభించుకొని, జూన్ నెలలో శివాజీ మహారాజ్ పట్టాభిషేకం కార్యక్రమ సమయానికి విగ్రహ స్థాపన ఏర్పాట్లను పూర్తిచేసుకుని అదే రోజున పట్టాభిషేక వేడుకలు ఘనంగా నిర్వహించే విధంగా కార్యచరణ రూపొందిస్తున్నామని, అందుకోసం హిందూ బంధువులందరూ తమ సహకారంను అందించి ఈ వినూత్న గొప్పకార్యానికి తమ వంతుగా ప్రోత్సాహకాన్ని అందించాలని వారు కోరారు.అందరూ కూడా తమ సొంత పని అనుకుని స్వతహాగా ముందుకు వచ్చి ఈ కార్యంలో పాల్గొనాలని మరియు ప్రతి ఒక్కరి సలహాలను సూచనలను స్వాగతించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు ధర్మబద్ధంగా హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించి,పాలించిన వ్యక్తిని కీర్తించడం అనే అవకాశం తమకు రావడం గొప్ప వరమని యువకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ పెద్దలు,నాయకులు, యువకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# నూతన ఎస్సై పి.జలంధర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన మండల బి.జె.పీ నాయకులు

**జనవరి 18: గోల్కొండ పెద్దమందడి ప్రతినిధి.**

పెద్దమందడి మండల నూతన ఎస్సై గా పదవి బాధ్యతలు చేపట్టిన పి.జలంధర్ రెడ్డి నీ, శనివారం సాయంత్రం స్థానిక పోలీస్ స్టేషన్ లో వనపర్తి జిల్లా బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధ, బీజేపీ సీనియర్ నాయకులు ఈ.మహేష్,విఠల్ రెడ్డి,స్వాతి రెడ్డి, శివ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారుఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ,పోలీస్ అధికారిగా బాధ్యతలు నిర్వహించడం కేవలం విధి కాదు. అది ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశం అని అన్నారు. ప్రతి ఒక్కరూ శాంతి భద్రతలకు సహకరించాలని,ప్రజల సహకారం ఉన్నంత వరకు మండలంలో ఎలాంటి అవాంఛనియ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.



# మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి టిఆర్పి(TRP)పార్టీ సిద్ధం

### మున్సిపల్ ఎన్నికల్లో బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనార్టీలకు పార్టీ బీ-పామ్ అందజేస్తాం.

### తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా యూత్ అధ్యక్షులు జి.రవికుమార్

**జనవరి 18: గోల్కొండ వనపర్తి జిల్లా ప్రతినిధి.**



మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి తమ పార్టీ సిద్ధమని తెలంగాణ రాజ్యాధికార పార్టీ వనపర్తి జిల్లా యూత్ అధ్యక్షులు జి.రవి కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రకట నలో వారు మాట్లాడుతూ, తెలంగాణ రాజ్యాది కార(టీఆర్పి) పార్టీ వ్యవస్థాపక అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పిలుపుమేరకు, రాష్ట్ర యూత్ అధ్యక్షులు బొడ్డుపల్లి. చంద్రశేఖర్ ఆదేశాల మేరకు పార్టీ అభ్యర్థులు వనపర్తి, పెబ్బేరు, కొత్తకోట, ఆత్మకూర్, అమరచింత మున్సిపల్ ఎన్నికల్లో బరిలోకి దిగుతున్నారని అన్నారు. గ్రామస్థాయి మండల స్థాయిలో పార్టీన్ని బలోపేతం చేసే దిశగా,మున్సిపల్ ఎన్నికల్లో బీసీ,ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు టిఆర్పి పార్టీ నుంచి బీ-పామ్ అందచేస్తామని సూచిం చారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత, ప్రశ్నించే గొంతుక, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తీన్మార్ మల్లన్న అన్ని అన్నారు.సామాజిక న్యాయం కోసం,బహుజన రాజ్యం లక్ష్యం కోసం సాగుతున్న తీన్మార్ మల్లన్న పోరాటానికి, బీసీ ప్రజల రాజ్యం స్థాపన కోసం పార్టీ మరింత బలంగా ముందుకు సాగుతుందని సూచించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టిఆర్పి) జెండాను ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ బీసీల హక్కుల కోసం పుట్టిన పార్టీ అని, మున్సిపల్ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను నిలబెట్టి అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. ప్రజలు ఆలోచించి టిఆర్పి పార్టీకి పట్టం కట్టాలని కోరారు.

## ఎన్టీఆర్ బతికుంటే అలా జగరకపోయేది : మాజీ మంత్రి ఎరబెల్లి

**హనుమకొండ చౌరస్తా, జనవరి 18: గోల్కొండ**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు బతికుంటే తెలుగుజాతి ఆత్మగౌరవం ఢిల్లీ గడపల్లో తాకట్టు పడేది కాదని మాజీ మంత్రి ఎరబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా హనుమకొండ పోలీస్ హెడ్‌క్వార్టర్స్ జంక్షన్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం ఎర్రబెల్లి మాట్లాడుతూ ఎన్టీఆర్ ఉంటే రెండు తెలుగు రాష్ట్రాల హక్కులపై కేంద్రం ఈ స్థాయిలో దౌర్జన్యం చేయగలిగేది కాదన్నారు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులను అరిగోసలు పెడుతుంటే పేద ప్రజల కోసం, రైతుల కోసం రుణాలను మాఫీ చేసి నూతన మండలాలను ఏర్పాటు చేసి ఎంతో కృషి చేశారని అన్నారు. మహిళల కోసం డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేశాడని, దేశంలోనే ఏ రాష్ట్రంలోలేని విధంగా వృద్ధులకు పెన్షన్ ఇచ్చే పథకం ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. ప్రాంతీయ పార్టీని జాతీయస్థాయిలో ప్రధాన ప్రతిపక్షంగా నిలబెట్టిన చరిత్ర ఆయనదేనన్నారు.



## చిన్ననాటి స్నేహితుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎస్పీ నరసింహ గౌడ్

**చండూరు జనవరి 18: గోల్కొండ**

నల్లగొండ జిల్లా చండూరు మండలం కొండాపురం గ్రామానికి చెందిన చేపూరి పెద్ద వెంకటయ్య రెండు రోజుల క్రితం మృతి చెందారు. కొండాపురం వాస్తవ్యులైన సూర్యాపేట ఎస్పీ కొత్తపల్లి నర్సింహ గౌడ్ మృతుడు పెద్దవెంకటయ్య తన చిన్ననాటి స్నేహితుడు కావడంతో ఆదివారం కొండాపురం గ్రామానికి వెళ్లి వెంకటయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకటయ్య ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.




## యాదాద్రి ఈవోగా భవానీ శంకర్ నియామకం

**యాదాద్రి భువనగిరి :జనవరి 18: గోల్కొండ**

యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ అధికారి (ఈవో) గా నాన్ క్యాడర్ ఐఏఎస్ అధికారి జే భవానీ శంకర్ నియమితులయ్యారు. శనివారం జరిగిన ఐఏఎస్‌ల బదిల్లో భాగంగా.. ప్రస్తుతం గవర్నర్ జాయింట్ సెక్రెటరీగా ఉన్న భవానీ శంకర్‌ను యాదాద్రి ఆలయ ఈవోగా బదిలీ చేశారు. అంతకుముంద యాదాద్రి ఈవోగా ఉన్న వెంకట్రావు ఈనెల 2న తన పదవికి రాజీనామా చేశారు. కాంగ్రెస్ పార్టీ రాజకీయ ఒత్తిళ్లతోనే ఆయన రాజీనామా చేసినట్లు తెలిసింది. కాంగ్రెస్ నేతలైన స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి వెంకట్రావుపై ఒత్తిడి పెంచి రాజీనామా చేసేందుకు పురికొల్పినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి.



## సీఎం పర్యటన నేపథ్యంలో సీపీఎం నేతల అరెస్ట్

**ఖమ్మం రూరల్:జనవరి 18: గోల్కొండ**

సీఎం రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లా పర్యటన నేపథ్యంలో సీపీఎం నాయకులను ముందస్తు అరెస్టులు చేశారు. అర్ధరాత్రి వేళ సీపీఎం నాయకుల ఇంటికి వెళ్లిన పోలీసులు.. పడుకున్న వారిని నిద్రలేని తీసుకెళ్లారు. నంద్ర ప్రసాద్, వడ్లమూడి నాగేశ్వరరావు, కారుమూరి గురువయ్యలను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.



కాగా, ఈ అక్రమ అరెస్టులను సీపీఎం నాయకులు తీవ్రంగా ఖండించారు. తాము ఎలాంటి నిరసనలు, ఆందోళనలకు పిలుపు ఇవ్వకపోయినా అర్ధరాత్రి వేళ పోలీసులు ఇంటికొచ్చి అరెస్టు చేయడం సరికాదని మండిపడ్డారు. అదుపులోకి తీసుకున్న నాయకులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## మహా రాష్ట్ర కార్పొరేషన్ ఎన్నికలలో బిజెపి విజయం పట్ల హర్షం

**జనవరి 18: గోల్కొండ శేరి లింగంపల్లి ప్రతినిధి(అశోక్)**

రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మహారాష్ట్రలో జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానాలు గెలిచి తన సత్తా చాటింది దానికి గాను భారతీయ జనతా పార్టీ విజయాన్ని ఆకాంక్షిస్తూ మియాపూర్ డివిజన్ అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మక్త మహి బూబ్ పేట్ లోని ప్రజయ్ షెల్టర్ కాలనీ లో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ అధ్యక్షులు రాచమల్ల నాగేశ్వర గౌడ్ పార్టీ సీనియర్ నాయకులు కే రాఘవేంద్రరావు, మనోహర్, కుమారస్వామి, గుండె గణేష్ ముదిరాజ్ ,పట్టాభిరామ్, కిరణ్ రెడ్డి ,రవి గౌడ్, శివారెడ్డి, పి నాగులు, జి మల్లేష్, వెంకట్ రెడ్డి, రెడ్డమ్మ, వినోద్ యాదవ్, రామకృష్ణారెడ్డి , వెంకట్, దత్తు యాదవ్ ప్రధాన కార్యదర్శులు జాజీరావు శీను, కోడెల ప్రసాద్ ,బీజేవైఎం అధ్యక్షుడు ఆకుల మన్యం, ప్రజయ్ షెల్టర్ కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ డి శంకరాచారి , ఉపాధ్యక్షురాలు జయమ్మ, ట్రెజరర్ విజయ్ కుమార్ సెక్రెటరీ సుబ్బరాయుడు, టి డేవిడ్, ప్రసన్న, రాము, శ్రీధర్, సోను, భవాని శంకర్, దుర్గేష్ అభిషేక్, శ్రీను, నవీన్ యాదవ్, మరియు మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## 36వ మైత్రి క్రికెట్ ట్రోఫీ టోర్నమెంట్ మైత్రి క్రీడా మైదానంలో జి హెచ్ ఎం సి సిబ్బందితో ఏర్పాటు

### కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్......

**జనవరి 18: గోల్కొండ పటాన్ చేరు ప్రతినిధి**

పటాన్ చేరు మైత్రి క్రికెట్ క్లబ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సోమవారం నుండి ప్రారంభం కానున్న 36వ మైత్రి క్రికెట్ ట్రోఫీ టోర్నమెంట్ క్రికెట్ మ్యాచ్ ల కొరకు పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మైత్రి క్రీడా మైదానాన్ని దగ్గరుండి ఏర్పాటు పనులు చేయించడం జరిగింది ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రేపటి నుండి ప్రారంభం కానున్న మైత్రి క్రికెట్ ట్రోఫీ టోర్నమెంట్ కొరకు మైత్రి క్రీడా మైదానంలో చదును చేయడం పారిశుద్ధ్య పనులు మిగతా ఏర్పాట్లు దగ్గరుండి చేయిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో మైత్రి క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి ఎస్ ఎస్ పవన్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు



## చిట్కుల్ గ్రామంలో కాంగ్రెస్ బాకీ కార్డును విడుదల చేసిన పటాన్ చెరు మండల ఇంచార్జ్ మాజీ జడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్

### కాంగ్రేస్ మోసపూరిత వాగ్దానాలను బాకీ కార్డ్ ద్వారా ప్రజలకు వివరించండి

**జనవరి 18: గోల్కొండ పటాన్ చేరు ప్రతినిధి**

పటాన్ చేరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ గ్రామంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసిన అనంతరం కాంగ్రేస్ బాకీ కార్డులను విడుదల చేసిన పటాన్ చెరు మాజీ జెడ్పీటీసీ మండల ఇంచార్జ్ గడీల శ్రీకాంత్ గౌడ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ప్రశ్నించడానికి బీఆర్ఎస్ పార్టీ తీసుకున్న ఒక గొప్ప కార్యక్రమం బాకీ కార్డ్ అని ఆయన అన్నారు అన్ని రంగాల వారిని మోసం చేసిన ఘనత కాంగ్రేస్ పార్టీ కి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే దక్కిందని హెగ్దేవా చేశారు మహిళలకు వృద్ధులకు యువతకు,రైతులకు సోదరీమణులకు కాంగ్రేస్ చెప్పిన 6 గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయ్యిందని ప్రతి ఒక్కరికి ఈ బాకీ కార్డ్ ద్వారా వివరించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని గుర్తుచేశారు ప్రజలను నమ్మించి మోసం చేసిన కాంగ్రేస్ నాయకులు మరొక్కసారి మున్సిపల్ ఎన్నికల్లో అదే రీతిలో ప్రజలను మభ్యపెట్టే దిశగా చూస్తున్న తరుణంలో ఓటు కోసం వచ్చిన కాంగ్రేస్ నాయకులను నిలదీసి అడగాలని ఆయన సూచించారు మరొక్కసారి కాంగ్రేస్ మోసపూరిత వాగ్దానాలకు మన భవిష్యత్తును మన పిల్లల భవిష్యత్తును బలికానివ్వొద్దని రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కి మద్దతుగా నిలిచి కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని అయిన కోరారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి,మాజీ వార్డ్ సభ్యులు తలారి ఆంజనేయులు,బీఆర్ఎస్ నాయకులు గుండారపు సంపత్,సర్వోత్తం రెడ్డి,డప్పు ప్రశాంత్,డేగల నరేష్,బ్యాగరి వెంకటేష్,భుజంగం,మాణిక్ రెడ్డి,సురేష్,రాజు,శ్రీధర్,దుర్గయ్య,డేగల కృష్ణ,సాయినాథ్ రెడ్డి,మనోహర్ రెడ్డి,కలప్ సాయికిరణ్,నవీన్ చారి,రాములు యాదవ్ మరియు ఎస్ ఆర్ కే యువసేన సభ్యులు పాల్గొన్నారు



## అటవీ ప్రాంతాన్ని పరిశీలించిన డి.ఎస్.పి

**తుర్కపల్లి ,జనవరి 18: గోల్కొండ**


తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామ శివారులో పులి రెండు దూడలను చంపిన ప్రదేశాన్ని ఆదివారం డిఎస్పి శ్రీనివాస్ నాయుడు పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన అటవీ శాఖ అధికారులతో కలిసి ముందస్తు చర్యలపై సూచనలు చేశారు. సమీప గ్రామస్తులను కూడా అప్రమత్తం చేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట రూరల్ సిఐ మాదాసు శంకర్ గౌడ్, ఎస్ఐ మహమ్మద్ తకియోద్దీన్, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు



## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

**తుర్కపల్లి ,జనవరి 18: గోల్కొండ**

తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన పెండెం రవీందర్ నేత మరణించడంతో ఆయన కుటుంబానికి గ్రామ యువకుడు బోగీకర్ శ్రీను 25 కిలోల బియ్యాన్ని కుటుంబ సభ్యులకు అందజేసి పరామర్శించారు ఈ కార్యక్రమంలో 8వ వార్డు సభ్యురాలు తరుణ్ సుమని శ్రీహరి, పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు పెండెం జ్ఞానేశ్వర్ ,బలరాం, రాములు, శంకర్, బాలరాజు, కృష్ణ ,ఆకుల భాస్కర్, సాయి, నవీన్, విశాల్, తదితరులు పాల్గొన్నారు




## చందా నగర్ లో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**జనవరి 18: గోల్కొండ శేరి లింగంపల్లి ప్రతినిధి(అశోక్)**

యుగ పురుషుడుస్వర్గీయ నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతిని సుబ్బారావు, వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో చందానగర్ డివిజన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద గల శంకర్ నగర్ పార్కు నందు అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు డొక్కు వెంకటేశ్వరరావు, తిరుమల రావు , హరిబాబు, రాఘవరావు , భాస్కర రావు , బసవరాజు లక్ష్మణరావు గారు శ్రీనివాస రావు గారు ఇంకా అనేకమంది ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించడం జరిగిందిఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క నాయకునికి కార్యకర్తలకి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అని తెలుగుదేశం పార్టీ చందానగర్ డివిజన్ కార్యవర్గ సభ్యులు తెలిపారు.




## ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

### ప్రిన్సిపాల్ రాజ్ కుమార్

**ధర్మారం, జనవరి 18 (గోల్కొండ):**

ధర్మారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు మోడల్ స్కూల్ ఎడ్యుకేషన్ ప్రకటన జారీ చేసినట్లు ప్రిన్సిపల్ ఈరవేణి రాజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో పూర్తి సీట్లు, 7 నుంచి 10వ తరగతి వరకు మిగిలి ఉన్న సీట్లకు ఏప్రిల్ 19న ధర్మారంలోని ఆదర్శ పాఠశాలలో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. అర్హత, ఆసక్తిగల విద్యార్థులు tgms.telangana.gov.in వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జనవరి 28 నుంచి ఫిబ్రవరి 28 లోపు దరఖాస్తులు సమర్పించవచ్చని పేర్కొన్నారు. మరింత సమాచారం కోసం ధర్మారంలోని ఆదర్శ పాఠశాలలో సంప్రదించాలని తెలియజేశారు.

# హెచ్-1బీ వీసా గురించి తెలుసు... మరి ఆర్-1 వీసా ఏంటి?

**అమెరికా వెళ్లే మత కార్యకర్తలకు శుభవార్త**

**ఆర్-1 వీసాపై కీలకమైన 'కూలింగ్ ఆఫ్' పీరియడ్ తొలగింపు**

**ఏడాది విదేశాల్లో ఆగాలన్న నిబంధనకు స్వస్తి చెప్పిన ప్రభుత్వం**

**పాస్టర్లు, పూజారులు, ఇమామ్‌లకు వర్తించే ఆర్-1 వీసా ఇది**

**మత సంస్థల్లో నిరంతరాయ సేవలకు మార్గం సుగమం**

అమెరికా వెళ్లాలంటే చాలామందికి ముందుగా గుర్తొచ్చేది హెచ్-1బీ వీసా. ఐటీ నిపుణులు, ఇతర ఉద్యోగులకు ఇది సుపరిచితం. కానీ, అమెరికాలో మతపరమైన సేవలు అందించే వారి కోసం ప్రత్యేకంగా 'ఆర్-1' వీసా ఉందని చాలా తక్కువ మందికి తెలుసు. ఇప్పుడు ఈ ఆర్-1 వీసాకు సంబంధించి అమెరికా ప్రభుత్వం ఒక కీలకమైన, ప్రయోజనకరమైన మార్పు చేసింది. మతపరమైన కార్యకర్తలకు ఊరటనిస్తూ ఒక ముఖ్య నిబంధనను తొలగించింది. ఇంతకీ ఏంటి ఈ ఆర్-1 వీసా? ఆర్-1 అనేది ఒక నాన్-ఇమ్మిగ్రెంట్ వీసా. అమెరికాలోని చర్చిలు, ఆలయాలు, మసీదులు, సినగాగ్‌లు, ఇతర మతపరమైన లాభాపేక్షలేని సంస్థల్లో పనిచేయడానికి విదేశీయులకు దీన్ని జారీ చేస్తారు. పాస్టర్లు, పూజారులు, రబ్బీలు, ఇమామ్‌లు, నన్‌లు వంటి మత నాయకులు, కార్యకర్తలు ఈ వీసా కింద అమెరికాలో పనిచేయడానికి అర్హులు. సాధారణంగా ఈ వీసాపై గరిష్ఠంగా 5 సంవత్సరాల వరకు అమెరికాలో ఉండవచ్చు. తొలగించిన నిబంధన ఏంటి? ఇంతకాలం ఆర్-1 వీసాపై గరిష్ఠంగా ఐదేళ్లు అమెరికాలో ఉన్నవారు, ఆ గడువు ముగిశాక తప్పనిసరిగా తమ దేశానికి తిరిగి వెళ్లి, కనీసం ఒక సంవత్సరం పాటు అక్కడే ఉండాలి. దీనినే 'కూలింగ్-ఆఫ్' పీరియడ్ అనేవారు. ఈ నిబంధన వల్ల అనేక మత సంస్థలు, ముఖ్యంగా వలస సమాజాలకు చెందిన చిన్న సంస్థలు సిబ్బంది కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవి. ఈ సమస్యను పరిష్కరించేందుకు అమెరికా హోంల్యాండ్ సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్ ఈ 'కూలింగ్-ఆఫ్' నిబంధనను పూర్తిగా తొలగించింది. జనవరి 2026 నుంచి అమల్లోకి వచ్చిన ఈ కొత్త నిబంధన ప్రకారం, ఐదేళ్ల గడువు ముగిశాక దేశం విడిచి వెళ్లినా, ఏడాది పాటు ఆగాల్సిన అవసరం లేకుండానే వెంటనే కొత్త ఆర్-1 వీసా కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. అర్హతలు, దరఖాస్తు విధానం ఈ వీసా పొందాలంటే దరఖాస్తుదారుడు అమెరికాలోని గుర్తింపు పొందిన లాభాపేక్షలేని మత సంస్థలో కనీసం రెండేళ్లుగా సభ్యుడై ఉండాలి. వారానికి సగటున కనీసం 20 గంటలు పనిచేయాల్సి ఉంటుంది. కేవలం




పరిపాలన లేదా క్లరికల్ పనులు చేసేవారికి ఇది వర్తించదు. స్పాన్సర్ చేసే సంస్థ ముందుగా అమెరికా పౌరసత్వ, వలస సేవల విభాగం 129 పిటిషన్ దాఖలు చేయాలి. పిటిషన్ ఆమోదం పొందాక, దరఖాస్తుదారుడు తమ దేశంలోని అమెరికా రాయబార కార్యాలయంలో వీసా ఇంటర్వ్యూకు హాజరు కావాలి. ఈ వీసా మొదట 30 నెలల కాలానికి జారీ చేస్తారు, ఆ తర్వాత మరో 30 నెలలు పొడిగించుకోవచ్చు. ఈ కొత్త మార్పు వల్ల అమెరికాలోని వివిధ మత సమాజాలకు చెందిన సంస్థలు నాయకత్వ లోటు లేకుండా తమ సేవలను నిరంతరాయంగా కొనసాగించడానికి వీలు కలుగుతుంది. జుదీ-4 వీసాల బ్యాక్‌లాగ్‌ల నేపథ్యంలో ఈ నిర్ణయం మత కార్యకర్తలకు, వారిపై ఆధారపడిన సమాజాలకు గొప్ప ఊరటనిస్తుందని నిపుణులు భావిస్తున్నారు. ఆర్-1 వీసాపై ఉన్నవారి కుటుంబ సభ్యులు (భార్య/భర్త, 21 ఏళ్ల లోపు పిల్లలు) ఆర్-2 వీసాపై అమెరికాలో ఉండొచ్చు, కానీ వారికి పనిచేసే అనుమతి ఉండదు.

# అప్పుల బాధతో సిరిసిల్లలో కౌలు రైతు ఆత్మహత్య

రాజన్న సిరిసిల్ల జిల్లాలో విషాదం నెలకొంది. అప్పుల బాధతో యువరైతు ఆత్మహత్య చేసుకున్నాడు.వివరాల్లోకి వెళ్తే.. సిరిసిల్ల మునిసిపాలిటీలోని రగుడుకు చెందిన రైతు బైకని ప్రభాకర్ యాదవ్ (38) తనకున్న రెండెకరాల పొలంతో పాటు మరో పదెకరాలు కౌలు తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు. గత వర్షాకలంలో వరి సాగు చేయగా.. అధిక వర్షాలతో కోతకొచ్చిన పంట నీట మునిగి తీవ్ర నష్టం వాటిల్లింది. అప్పటికే సాగు కోసం రూ.15 లక్షల అప్పు చేశాడు. పంట నష్టపోవడంతో ఆ అప్పు ఎలా తీర్చాలో తెలియక కొద్దిరోజులుగా సతమతమవుతున్నాడు. ఈ క్రమంలోనే ఈ నెల 16వ తేదీన మధ్యాహ్నం పొలానికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి బయటకు వెళ్లాడు. ఆ తర్వాత పురుగుల మందు తాగాడు. ఈ విషయాన్ని తన అన్న వెంకటేశ్‌కు ఫోన్ చేసి చెప్పాడు.పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటున్నానని ప్రభాకర్ ఫోన్ చేసి చెప్పడంతో కంగారుపడిపోయిన వెంకటేశ్ హుటాహుటిన వెళ్లాడు. అప్పటికే ప్రభాకర్ అపస్మారక స్థితిలో కనిపించాడు. దీంతో వెంటనే ప్రభాకర్‌ను సిరిసిల్ల ఏరియా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో ఎల్లారెడ్డిపేటలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ క్రమంలో అక్కడే చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# పేదల ఆకలి బాధ తెలిసిన నాయకుడు ఎన్టీఆర్ : బాలకృష్ణ

**హైదరాబాద్ : జనవరి 18: గోల్కొండ**

ఎన్టీఆర్ సినీ, రాజకీయ రంగాల్లో తనదైన ముద్ర వేశారని ఆయన కుమారుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద కుటుంబసభ్యులతో కలిసి ఆయన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి, నందమూరి రామకృష్ణ, నందమూరి సుహాసిని తదితరులు ఎన్టీఆర్‌కు నివాళులర్పించి అంజలి ఘటించారు. అనంతరం బాలకృష్ణ మీడియాతో మాట్లాడారు. ఎన్టీఆర్ సినీ, రాజకీయ ప్రస్థానాన్ని గుర్తుచేసుకున్నారు.మహానుభావులు కావాలంటే ఎంతో శ్రమ, దీక్ష అవసరమని, అవి ఎన్టీఆర్‌లో ఉండేవని బాలకృష్ణ అన్నారు. సూర్యచంద్రులు ఉన్నన్నాళ్లూ ఆయన బతికే ఉంటారని చెప్పారు. సినిమాల్లో ఎవరూ చేయని పాత్రలు ఎన్టీఆర్ చేశారని గుర్తుచేశారు. ప్రతిపాత్రలోనూ పరకాయ ప్రవేశంతో నటనలో ఎన్నో ప్రయోగాలు చేశారని చెప్పారు. టీడీపీని స్థాపించి సంచలనం సృష్టించారని, కొంతమందికే పరిమితమైన రాజకీయ రంగాన్ని అందరికీ చేర్చారని అన్నారు. బడుగు, బలహీనవర్గాలకు చేయూత అందించారన్నారు. నేను తెలుగువాడిని అని ప్రతి ఒక్కరూ గర్వించేలా చేశారని చెప్పారు.పేదల ఆకలి బాధ తెలిసిన నాయకుడు ఎన్టీఆర్ అని బాలకృష్ణ అన్నారు. అప్పట్లో ఎన్టీఆర్ తీసుకొచ్చిన పథకాలు ఇప్పుడు దేశవ్యాప్తంగా అమలవుతున్నాయని చెప్పారు. ప్రజల వద్దకు పాలనను చేరువచేశారన్నారు. తెలుగు గంగ, గాలేరు నగరి లాంటి ప్రాజెక్టులు తీసుకొచ్చారని, ఆయన స్ఫూర్తిని టీడీపీ కొనసాగిస్తోందని బాలకృష్ణ చెప్పారు. నందమూరి రామకృష్ణ మాట్లాడుతూ.. తెలుగువారి గుండెచప్పుడు, కళామతల్లి ముద్దుబిడ్డ ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగుజాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటారని చెప్పారు.



# ట్రంప్ మమ్మల్ని ఫూల్స్ ని చేశాడు: ఇరాన్ నిరసనకారుల తీవ్ర ఆగ్రహం

**ఇరాన్ లో నిరసనకారులకు ట్రంప్ మద్దతు**

**దాంతో మరింత రెచ్చిపోయి ఆందోళనలు చేసిన నిరసనకారులు**

**ప్రభుత్వ అణచివేతలో 15,000 మంది మరణించారని ఆరోపణలు**

**ట్రంప్ మాట మార్చి వెనక్కి తగ్గడంతో ప్రజల ఆగ్రహం**

**తమను బలిపశువులను చేశారంటూ ట్రంప్‌పై ఇరానియన్ల విమర్శలు**

**ఆర్థిక సమస్యలతో మొదలై రాజకీయ రూపుదాల్చిన ఆందోళనలు**

ఇరాన్‌లో జరిగిన ప్రభుత్వ వ్యతిరేక నిరసనల విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తమను నమ్మించి మోసం చేశాడని, ద్రోహానికి పాల్పడ్డాడని అక్కడి ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ట్రంప్ ఇచ్చిన హామీలను నమ్మి తాము రోడ్లపైకి వస్తే, ఆయన తమను ఫూల్స్ ని చేశాడని, మాట మార్చి తమను నట్టేట ముంచాడని ఆవేదన చెందుతున్నారు .ఇరాన్‌లో ఆర్థిక సమస్యలపై మొదలైన ఆందోళనలు ప్రభుత్వ మార్పు డిమాండ్‌తో ఉద్ధృతంగా మారినప్పుడు, ట్రంప్ సోషల్ మీడియా వేదికగా నిరసనకారులకు మద్దతు ప్రకటించారు. "త్వరలోనే సహాయం అందుతుంది" అని, శాంతియుత నిరసనకారులపై హింసకు పాల్పడితే అమెరికా చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. దీంతో అమెరికా సైనిక చర్య తీసుకుంటుందనే ఆశతో చాలామంది నిరసనల్లో పాల్గొన్నారు.అయితే, ఇరాన్ ప్రభుత్వం ఈ నిరసనలను ఉక్కుపాదంతో అణచివేసింది. స్నైపర్ ఫైరింగ్, మెషీన్ గన్లతో జరిపిన దాడుల్లో వేలాది మంది ప్రాణాలు కోల్పోయారని (దాదాపు 15,000 మంది మరణించారని అంచనా) నివేదికలు వచ్చాయి. అయితే, ట్రంప్ తన వైఖరిని మార్చుకుని, ఇరాన్ ప్రభుత్వం హత్యలు ఆపేస్తామని హామీ ఇచ్చిందని, సైనిక చర్య ఉండదని ప్రకటించారు. ఈ పరిణామంతో నిరసనకారులు తీవ్ర నిరాశకు లోనయ్యారు.ట్రంప్ చర్యలపై ూ×వీజు పత్రికతో పలువురు ఇరానియన్లు తమ ఆవేదనను పంచుకున్నారు. "ఈ 15,000 మరణాలకు ట్రంపే బాధ్యుడు. ఆయన పోస్టులు చూసే చాలామంది



రోడ్లపైకి వచ్చారు" అని టెహ్రాన్‌కు చెందిన ఓ వ్యాపారవేత్త అన్నారు. "ట్రంప్ మమ్మల్ని యుద్ధంలో బలిపశువులుగా వాడుకున్నారు. మా కాళ్ల కింద నుంచి నేల లాగేశారు" అని మరికొందరు ఆరోపించారు. వాస్తవానికి, దేశంలో కరెన్సీ విలువ పడిపోవడం, ధరల పెరుగుదల వంటి ఆర్థిక సమస్యలతో ఈ నిరసనలు మొదలయ్యాయి. అయితే, ఇవి క్రమంగా ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలుగా మారాయి. ఇరాన్ అధికారులు మాత్రం ఈ నిరసనలను అమెరికా కుట్రగా అభివర్ణిస్తున్నారు. ట్రంప్ తీరుతో ఇరాన్ ప్రజల్లో ఆయనపై తీవ్ర అపనమ్మకం నెలకొంది.

# యాదాద్రి జిల్లాలో పులి సంచారం.. అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలో పులి సంచారం కలకలం రేపుతోంది. మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామ శివారులోని ఓ పొలం సమీపంలో లేగదూడపై పులి దాడి చేసి చంపేసింది. ఈ ఘటనతో పరిసర గ్రామాల్లో భయాందోళనలు నెలకొన్నాయి.పులి సంచారం నేపథ్యంలో వీరారెడ్డిపల్లి, గంధమల్ల, ఎన్‌జీ బండల్, కోనాపూర్, ఇబ్రహీంపూర్ గ్రామాల ప్రజలు అంత్యంత అప్రమత్తంగా ఉండాలని పోలీసులు, అటవీ శాఖ అధికారులు సూచించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఇళ్లలో నుంచి బయటకు రావద్దని.. పశువుల మంద, వ్యవసాయ బావుల వద్దకు ఒంటరిగా వెళ్లవద్దని హెచ్చరించారు. పులి సంచారానికి సంబంధించి ఎవరైనా అనుమానాస్పదంగా గమనిస్తే వెంటనే తుర్కపల్లి పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు. ఇందుకోసం 8712662479, 8712662805 నంబర్లకు కాల్ చేసి సమాచారం అందివ్వాలని తుర్కపల్లి ఎస్సై తెలిపారు.



# దుబాయ్‌లో ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి కార్యక్రమం

**దుబాయ్‌లో ఎన్టీఆర్ 30వ వర్ధంతిని ఘనంగా నిర్వహించిన ఎన్నారై టీడీపీ**

**అన్నగారి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన నాయకులు**

**తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ఎన్టీఆర్ నిలిపారని కొనియాడిన వక్తలు**

**పేదల సంక్షేమానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని ప్రశంస**

**ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేస్తామని సభ్యుల సంకల్పం**

తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానటుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 30వ వర్ధంతి కార్యక్రమాన్ని దుబాయ్‌లోని ఎన్నారై తెలుగుదేశం పార్టీ (టీడీపీ) విభాగం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించింది. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, సభ్యులందరూ పుష్పాంజలి ఘటించి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్నారై టీడీపీ నాయకులు మాట్లాడుతూ, ఎన్టీఆర్ భౌతికంగా దూరమైనా ఆయన ఆశయాలు, జ్ఞాపకాలు తెలుగు ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచి ఉంటాయని అన్నారు. ఒకవైపు వెండితెరపై అద్వితీయమైన నటనతో కోట్లాది మంది అభిమానాన్ని చూరగొని, మరోవైపు రాజకీయాల్లోనూ తనదైన ముద్ర వేసి తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన యుగపురుషుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఆయన పాలనలో ప్రవేశపెట్టిన పథకాలు దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలకు స్ఫూర్తినిచ్చాయని గుర్తుచేసుకున్నారు.ముఖ్యంగా సమాజంలోని పేద వర్గాల సంక్షేమానికి ఎన్టీఆర్ పెద్దపీట వేశారని వక్తలు పేర్కొన్నారు. రెండు రూపాయలకే కిలో బియ్యం వంటి పథకాలతో పేదల ఆకలి తీర్చిన ఆయన దార్శనికత చిరస్మరణీయమని అన్నారు. మహిళల అభ్యున్నతి, గ్రామీణాభివృద్ధి కోసం ఆయన అమలు చేసిన విధానాలు చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడ్డాయని ప్రశంసించారు. ఆయన చూపిన



మార్గంలో పయనిస్తూ, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి తెలుగువాడి బాధ్యత అని ఉద్ఘాటించారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో ప్రజాసేవకు పునరంకితం కావాలని ఈ సందర్భంగా సభ్యులందరూ సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దుబాయ్‌లో నివసిస్తున్న పలువురు ఎన్నారై టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రియతమ నేతకు శ్రద్ధాంజలి ఘటించారు.

# మున్సిపల్ చైర్మన్ పదవికి పోటీ చేయడానికి ఆసక్తి కనబరుస్తున్న అమృత వర్మ

**దేవరకద్ర, జనవరి 18 (గోల్కొండ)**



మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మున్సిపాలిటీ చైర్మన్ పదవికి చాలామంది బీసీ మహిళలు పోటీ చేయడానికి తమ ఆసక్తి కనబరుస్తున్నారు.దేవరకద్ర మున్సిపాలిటీ పదవిని బిసి మహిళకు కేటాయించడంతో చాలామంది బీసీ మహిళలు ఆ పదవి కోసం ఆసక్తి కనబరుస్తున్నారు. అందులో భాగంగానే స్థానిక నాయకుడు రఘువీర వర్మ భార్య, మాజీ ఎంపిటిసి అమృత వర్మ ఆసక్తి కనబరుస్తున్నారు. ఈ విషయంలో ప్రజలు తమపై ఆశీస్సులు కనబరచాలని ఆమె కోరారు. అలాగే చాలామంది బీసీ మహిళలు కూడా ఆ పదవికి పోటీ చేయడానికి ఆసక్తి కనబరుస్తున్నారు.

# నేటి నుండి వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

**వీణవంక, జనవరి 18(గోల్కొండ)**

మండలం లోని మామిడాలపల్లి గ్రామం లో శ్రీ భూ నీళా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి చతుర్థశ (14వ) వార్షిక బ్రహ్మోత్సవాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగ రంగ వైభవంగా ఘనంగా నిర్వాహించనున్నారు.నేటి నుండి ఈ నెల 19 శుక్రవారం వరకు అయిదు రోజుల పాటు ప్రత్యేక విశేష పూజా కార్యక్రమాలు జరుగనున్నవి.ఈ అధ్యాత్మిక ఉత్సవాలకు మండలం లోని ప్రజలు అధిక సంఖ్య లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



# మన్యంకొండలో ఘనంగా వెంకటేశ్వర స్వామి తిరుచ్చి సేవ

**-సాంప్రదాయ రీతిలో స్వామివారి ఊరేగింపు**

**-అలంకరణలో దర్శనమిచ్చిన స్వామి వారు**

**దేవరకద్ర,జనవరి 16 (గోల్కొండ )**

మహబూబ్ నగర్ జిల్లా లోని ప్రధాన దేవాలయమైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చి సేవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి శనివారం రాత్రి ఈ సేవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ పవిత్ర పూజా కార్యక్రమాన్ని సాంప్రదాయ రీతిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శోభాయమానంగా అలంకరించిన పల్లకిలో స్వామి వారిని గర్భగుడి నుండి దేవస్థానం నందు ఉన్న మండపం వరకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. అనంతరం అక్కడ దేవస్థానం చైర్మన్, వంశపారంపర్య ధర్మకర్త అళహరి మధుసూదన్ కుమార్, అళహరి రామకృష్ణ ఆధ్వర్యంలో పలు పూజా





కార్యక్రమాలను నిర్వహించారు. అశేష జనావళి తిలకిస్తుండగా ఈ పవిత్ర పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వివిధ పూజా కార్యక్రమాలను కూడా నిర్వహించారు. అనంతరం స్వామి వారిని పల్లకిలో గర్భగుడిలోకి తీసుకెళ్లి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. స్వామి వారిని రకరకాల ఆభరణాలు, పూలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. దీంతో స్వామివారు అలంకరణలో భక్తకోటికి దర్శనం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్, వంశపారంపర్య ధర్మకర్త అళహరి మధుసూదన్ కుమార్, అళహరి రామకృష్ణ, ప్రధాన పూజారులు రాజేష్, నరసింహయ్య, ఈఓ శ్రీనివా సరాజు, పర్యవేక్షకుడు నిత్యానంద చారి లతోపాటు దేవస్థానం పాలకమండలి సభ్యులు, పూజారులు, సిబ్బంది, వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చిన భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న శ్రీకృష్ణ రాయబారం నాటకం..






**-2 రోజులుగా గాజులపేటలో నాటక ప్రదర్శనలు**

**దేవరకద్ర, జనవరి 18 (గోల్కొండ)**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని గాజులపేటలో గత 2 రోజులుగా జరుగుతున్న శ్రీకృష్ణ రాయబారం నాటక ప్రదర్శనలు చూపర్లం ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. శ్రీ గాజేశ్వర నాట్య కళామండలి మరియు తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖలి మరియు సంగీత నాటక అకాడమీ వారిచే ఈ పౌరాణికఅంకాలు, పౌరాణిక నాటక ప్రదర్శనలు జరుగుతున్నాయి. ఇది నాటకానికి సంగీత దర్శకులుఎం.అడవి రాముడు వ్యవహరిస్తున్నారు.వారి సారధ్యం లోనే ఈ నాట నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా కళాకారుల సంఘం అధ్యక్షుడు వి.మనోహర్ రెడ్డి బాద్మి శివకుమార్,మాజీ సంగీత నాటక అకాడమీ చైర్మన్ వి.నారాయణ మిత్ర నాట్య కళామండలి టీ కృష్ణ ,పాలమూరు ఆర్ట్స్ థియేటర్ భాస్కర్ గౌడ్ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి నాటక మండలి టీ జనార్ధన్ శ్రీ వీరాంజనేయ నాట్య కళామండలి పాల్గొని ప్రసంగించారు. జిల్లాలోని ప్రముఖ కళా కారులందరూ పాల్గొని నాటక రంగాలు ప్రజల మన్ననలు పొంది జనాలను ఆలోచింపజేస్తాయని అన్నారు. పౌరాణిక నాటకాలు ప్రజలను అలరింపజేస్తూ జీవితానికి మార్పుకు దోహదపడతాయని అన్నారు. మనిషికి ఎదురయ్యే కష్టసుఖాలు మరియు జీవిత గమ్యానికి దారి చూపిస్తాయని, ఈ నాటక రంగం ప్రస్తుత సినీ రంగానికి మాతృమూర్తి అని పౌరాణిక విభాగం నుంచి వచ్చిన ఎందరో కళాకారులు సినిమాల్లో నటించి పేరు ప్రఖ్యాతులు గాంచారని అని అన్నారు. ప్రజలందరూ పౌరాణిక రంగాన్ని ప్రోత్సహించాలని నాటక రంగం ప్రజలను ఆలోచింపజేస్తుందని కళా రంగం ఎలాంటి అస్లీలత లేకుండా ప్రజలను ఆలోచింపజేస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రముఖ రంగస్థలం కళాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇదే గ్రామానికి చెందిన రంగస్థలం కళాకారులు కే.వి చంద్రయ్య కళా రత్నం అవార్డు గ్రహీత, బూదురు జంగయ్ గాన గంధర్వ అవార్డు గ్రహీతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం నిర్వాహకులు బంగారు పెద్ద వెంకటయ్య (నటకిరీటి )గాజేశ్వర నాట్య కళామండలి అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులు అందరు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. దీంతో నాటక ప్రదర్శనలను విజయవంతం చేసినందుకు గ్రామ ప్రజలకు గాజేశ్వర నాట్య కళా మండలి తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.

# క్షేమంగా గమ్యం చేరడమే లక్ష్యం

**ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి**

**జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మి నారాయణ**

**వీణవంక, జనవరి 18(గోల్కొండ)**

ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవడమే మనందరి లక్ష్యంగా మార్చుకోవాలని జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మి నారాయణ అన్నారు. మండల కేంద్రం లో ఆదివారం రోజు యువత,ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలతో పాటు హెల్మెట్ ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.యువతకు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని,మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే పరిణామాల పై అవగాహన కల్పించారు. అనంతరం జెడ్పి హెచ్ ఎస్ పాఠశాలలో రూరల్ సీఐ లక్ష్మి నారాయణ, ఎస్సై ఆవుల తిరుపతి లు యువత తో కలిసి ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,యువత, గ్రామస్తులు పాల్గొన్నారు.



# నాన్నా నన్ను కాపాడు అని మా అబ్బాయి కాల్ చేసినా కాపాడుకోలేకపోయాం.. ఓ తండ్రి కన్నీటి ఆవేదన

**నోయిడాలో ఘోర ప్రమాదం, టెక్కీ యువరాజ్ మెహతా మృతి**

**పొగమంచు కారణంగా నీటి గుంతలో పడిపోయిన కారు**

**"నన్ను కాపాడు నాన్నా" అంటూ తండ్రికి కొడుకు చివరి కాల్**

**ఐదు గంటల పాటు శ్రమించి బయటకు తీసినా దక్కని ప్రాణం**

**అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన కుటుంబం**

"నాన్నా, నా కారు నీటి గుంతలో పడిపోయింది. నేను మునిగిపోతున్నా. దయచేసి వచ్చి కాపాడు. చచ్చిపోతానేమో అని భయంగా ఉంది"... ఇవి గురుగ్రామ్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న 27 ఏళ్ల యువరాజ్ మెహతా తన తండ్రి రాజ్‌కుమార్ మెహతాకు ఫోన్ చేసి చెప్పిన చివరి మాటలు. కళ్లముందే కొడుకు ప్రాణాలు కోల్పోతుంటే ఏమీ చేయలేక ఆ తండ్రి పడిన వేదన వర్ణనాతీతం. నోయిడాలో అధికారుల నిర్లక్ష్యం ఓ నిండు ప్రాణాన్ని బలిగొంది.బీహార్‌లోని సీతామఢికి చెందిన యువరాజ్, తన కుటుంబంతో కలిసి నోయిడా సెక్టార్ 150లోని ఓ అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్నాడు. శుక్రవారం రాత్రి ఆఫీసు నుంచి ఇంటికి తిరిగి వస్తుండగా ఈ ఘోర ప్రమాదం జరిగింది. దట్టమైన పొగమంచు కమ్మేయడంతో పాటు, సర్వీస్ రోడ్డుపై ఎలాంటి హెచ్చరిక బోర్డులు, రిఫ్లెక్టర్లు లేకపోవడంతో... అదుపుతప్పిన అతని కారు రోడ్డు పక్కనే నిర్మాణంలో ఉన్న 70 అడుగుల లోతైన, నీటితో నిండిన గుంతలో పడిపోయింది.ప్రమాదం జరిగిన వెంటనే యువరాజ్ తన తండ్రికి ఫోన్ చేసి విషయం చెప్పాడు. కారు నుంచి బయటకు వచ్చి, మునిగిపోతున్న కారు పైకప్పుపై నిలబడి, ఫోన్ టార్చ్ వేసి సహాయం కోసం అరుస్తూనే ఉన్నాడు. "పాపా, ముజే బచా లో" (నాన్నా, నన్ను కాపాడు) అంటూ అతను పెట్టిన కేకలు ఆ తండ్రి గుండెను పిండేశాయి. హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న రాజ్‌కుమార్ మెహతా, పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వారు 15 నిమిషాల్లోనే వచ్చినా, లోతైన గుంత నుంచి కారును బయటకు తీసేందుకు అవసరమైన సరైన పరికరాలు వారి వద్ద లేవు.సహాయక చర్యలు ఆలస్యం కావడంతో, స్థానికులు, ఫ్లిప్‌కార్ట్ డెలివరీ ఏజెంట్ మోనిందర్‌తో సహా కొందరు ఆ గుంతలోకి దిగి కాపాడేందుకు ప్రయత్నించారు. అనంతరం పోలీసులు, డైవర్లు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగాయి. దాదాపు ఐదు గంటల పాటు శ్రమించి కారుతో



పాటు యువరాజ్‌ను బయటకు తీశారు. కానీ, అప్పటికే జరగరాని నష్టం జరిగిపోయింది. ఆసుపత్రికి తరలించేలోపే యువరాజ్ ప్రాణాలు విడిచాడు."నా కొడుకు ఎంతో కష్టపడి చదువుకుని ఉద్యోగం సంపాదించాడు. వాడిని కాపాడుకోవడానికి అన్ని విధాలా ప్రయత్నించాను. కానీ నా కళ్ల ముందే వాడు చనిపోయాడు" అంటూ తండ్రి రాజ్‌కుమార్ కన్నీరుమున్నీరయ్యారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే తమ కుమారుడు చనిపోయాడని కుటుంబ సభ్యులు నాలెడ్జ్ పార్క్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సర్వీస్ రోడ్డుపై బారికేడ్లు, రిఫ్లెక్టర్లు ఏర్పాటు చేయాలని, ప్రమాదకరమైన గుంతలను మూసివేయాలని గతంలోనే స్థానికులు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదని వారు ఆరోపించారు.ఈ దుర్ఘటన తర్వాత స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసనలకు దిగారు. దీంతో అధికారులు వెంటనే స్పందించి, ఆ గుంతను చెత్త, శిథిలాలతో పూడ్చివేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేశామని, నిర్లక్ష్యం ఉన్నట్లు తేలితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నాలెడ్జ్ పార్క్ పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జ్ సర్వేశ్ కుమార్ తెలిపారు.

# రూ.22 కోసం స్నేహితుడి దారుణ హత్య.. మెదక్‌లో దారుణం

**మద్యం మత్తులో స్నేహితుడిని చంపేసిన వలస కూలీ**

**తలని చెట్టుకేసి కొట్టి, బండరాయితో మోది కిరాతకంగా చంపిన నిందితుడు**

**పోలీసుల ఎదుట నేరం అంగీకరించి లొంగిపోయిన నిందితుడు మహేశ్**

మెదక్ జిల్లాలో అత్యంత దారుణమైన సంఘటన చోటుచేసుకుంది. కేవలం 22 రూపాయల బాకీ కోసం ఓ వ్యక్తి తన స్నేహితుడిని కిరాతకంగా హత్య చేశాడు. చేగుంట మండలం అనంతసాగర్ గ్రామంలో పండుగ పూట జరిగిన ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. మద్యం మత్తులో విచక్షణ కోల్పోవడం ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకుంది.పోలీసుల కథనం ప్రకారం.. యూపీకి చెందిన మహ్మద్ సిరాజ్, మహేశ్ కుమార్ వర్మ బతుకుదెరువు కోసం అనంతసాగర్ గ్రామంలో నివసిస్తూ కూలీ పనులు చేసుకుంటున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఇద్దరూ కలిసి మద్యం సేవించారు. ఆ సమయంలో గతంలో సిరాజ్ ఇవ్వాల్సిన రూ.22 బాకీ గురించి మహేశ్ ప్రస్తావించాడు. ఈ చిన్న విషయం కాస్తా ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదానికి దారితీసింది.మద్యం మత్తులో ఉన్న మహేశ్ తీవ్ర ఆగ్రహానికి గురై సిరాజ్‌పై దాడికి పాల్పడ్డాడు. సిరాజ్ తలను సమీపంలోని చెట్టుకు బలంగా కొట్టి, అనంతరం అక్కడే ఉన్న బండరాయితో తలపై మోదాడు. ఈ దాడిలో తలకు తీవ్ర గాయాలైన సిరాజ్ అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. ఇద్దరూ ప్రాణ స్నేహితుల్లా మెలిగేవారని, ఇంత చిన్న కారణానికి హత్య జరగడం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసిందని స్థానికులు పేర్కొన్నారు.సమాచారం అందుకున్న చేగుంట పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. నిందితుడు మహేశ్ కుమార్ వర్మ తన నేరాన్ని అంగీకరించడంతో అతడిని అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రూ.22 కోసం ఒకరు ప్రాణాలు కోల్పోగా, మరొకరు జైలు పాలు కావడం వారి కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది.

# హైదరాబాద్‌లో ట్రాఫిక్ పర్యవేక్షణకు యువ ఐపీఎస్ ఆఫీసర్లు!

హైదరాబాద్ ట్రాఫిక్ సమస్యల పరిష్కారంపై రేవంత్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

కీలకమైన ట్రాఫిక్ విభాగాల్లోకి యువ ఐపీఎస్ అధికారుల నియామకం

సైబర్ క్రైమ్, డ్రగ్స్‌తో పాటు ట్రాఫిక్ నియంత్రణకు ప్రాధాన్యం

హైదరాబాద్, సైబరాబాద్, ఫ్యూచర్ సిటీ కమిషనరేట్లలో భారీ మార్పులు

అక్రమ ఇసుక రవాణా నిరోధానికి విజిలెన్స్ డీఐజీగా అభిషేక్ మహంతి



గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, శాంతిభద్రతల బలోపేతంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా, నగరవాసులు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో పలువురు యువ ఐపీఎస్ అధికారులను కీలక స్థానాల్లో నియమించింది. ఈ బదిలీలపై తెలంగాణ డీజీపీ బి. శివధర్ రెడ్డి ఆదివారం మాట్లాడుతూ.. "నగర పాలనను మెరుగుపరచడం ప్రభుత్వ ప్రాధాన్యతలలో ఒకటి. అందులో భాగంగానే నగరవాసుల ట్రాఫిక్ సమస్యలకు దీర్ఘకాలిక, స్థిరమైన పరిష్కారాలు కనుగొనడమే లక్ష్యంగా ఈ బదిలీలు చేపట్టాం" అని తెలిపారు. క్షేత్రస్థాయిలో మంచి పనితీరు కనబరిచిన యువ, డైనమిక్ ఐపీఎస్ అధికారులకు ట్రాఫిక్ విభాగంలో కీలక బాధ్యతలు అప్పగించినట్లు ఆయన వివరించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టాలని రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని డీజీపీ గుర్తుచేశారు. ఆ దిశగా చర్యలు కొనసాగుతున్నాయని, ఇప్పుడు ట్రాఫిక్ నియంత్రణ, అమలుపై ప్రత్యేకంగా దృష్టి సారించామని ఆయన పేర్కొన్నారు. ఈ బదిలీలతో హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండతో పాటు కొత్తగా ఏర్పాటైన ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ వ్యవస్థను బలోపేతం చేయనున్నారు. కొత్తగూడెం అదనపు ఎస్పీగా పనిచేసిన అవినాశ్ కుమార్‌ను హైదరాబాద్ ట్రాఫిక్-1 డీసీపీగా, ఉట్నూర్ అదనపు ఎస్పీగా ఉన్న కాజల్‌ను ట్రాఫిక్-11 డీసీపీగా నియమించారు. అదేవిధంగా జి. చందన దీప్తిని ఫ్యూచర్ సిటీ అదనపు కమిషనర్‌గా (అడ్మిన్ & ట్రాఫిక్), అభిషేక్ మహంతిని రాష్ట్ర వ్యాప్తంగా అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఐజీగా నియమించారు.

# 5 రోజుల్లోనే ఆర్టీసీకి 67.40 కోట్ల ఆదాయం

## 18, 19 తేదీల్లోనూ స్పెషల్ బస్సులు

హైదరాబాద్, జనవరి 18: గోల్కొండ

సంక్రాంతి పండుగ ఆర్టీసీకి కాసుల వర్షం కురిపించింది. ఈ సీజన్‌లో ప్రయాణికుల రద్దీ.. సంస్థకు భారీ ఆదాయాన్ని తెచ్చిపెట్టింది. ఈ నెల 9వ తేదీ నుంచి 13వ తేదీ వరకు ఐదు రోజుల్లోనే ఆర్టీసీకి చార్జీల ద్వారా రూ.67.40 కోట్ల మేర ఆదాయం సమకూరినట్టు అధికారులు వెల్లడించారు. ఐదు రోజుల్లో ప్రత్యేక బస్సులు కూడా నడుపడంతో రోజూ సగటున రూ.13.48 కోట్ల ఆదాయం వచ్చిందని తెలిపారు. అంతకుముందు ఆర్టీసీ కి రోజువారీ సగటు ఆదాయం రూ. 10.78 కోట్లుగా ఉండేది. సాధారణ రోజులతో పోలిస్తే స్పెషల్ బస్సులతో రోజూ అదనంగా సుమారు రూ.2.70 కోట్లు ఆదాయం వచ్చింది. మరోవైపు ప్రైవేట్ ట్రావెల్స్‌తో పోటీగా ప్రత్యేక బస్సుల్లో ఆర్టీసీ అధిక చార్జీలు వసూలు చేసిందని ప్రయాణికులు ఆగ్రహం వ్య క్తం చేశారు. సంక్రాంతి రద్దీ నేపథ్యంలో ఆర్టీసీ 6,431 ప్రత్యేక బస్సులు నడుతున్నది. 18,19 తేదీల్లో కూడా స్పెషల్ బస్సులు ఏర్పాటు చేస్తున్నట్టు ఆర్టీసీ అధికారులు తెలిపారు. వీటిల్లోనూ 50 శాతం అదనపు చార్జీలు అమలులో ఉంటాయని చెప్పారు.




# ఇదొక పెద్ద కుట్ర... దీంట్లో నా భార్యే మొదటి బ్యాట్స్‌మన్: విడాకుల రూమర్లపై గోవిందా వ్యాఖ్యలు

భార్య సునీతతో విడాకుల పుకార్లపై స్పందించిన గోవింద

తనపై, తన కుటుంబంపై పెద్ద కుట్ర జరుగుతోందని ఆరోపణ

ఈ కుట్రలో తన భార్యకు తెలియకుండానే ఆమెను వాడుకుంటున్నారని వ్యాఖ్య

తన కెరీర్‌ను దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోందని ఆవేదన

తన పిల్లల భవిష్యత్తు కోసం దేవుడిని ప్రార్థిస్తున్నానని భావోద్వేగం




బాలీవుడ్ సీనియర్ నటుడు గోవింద తన వైవాహిక జీవితంపై వస్తున్న పుకార్లపై తొలిసారిగా పెదవి విప్పారు. తన భార్య సునీత ఆహూజాతో విభేదాలు ఉన్నాయని, విడాకులు తీసుకోబోతున్నారని వస్తున్న వార్తలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఇదంతా తన ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు జరుగుతున్న ఒక పెద్ద కుట్ర అని, ఇందులో తన కుటుంబ సభ్యులనే పావులుగా వాడుకుంటున్నారని సంచలన ఆరోపణలు చేశారు. ఇటీవల ఏఎన్ఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో గోవింద ఈ విషయాలపై మాట్లాడారు. "చాలాకాలంగా నాపై జరుగుతున్న ప్రచారాన్ని గమనిస్తున్నాను. మౌనంగా ఉంటే మనదే తప్పని ఒప్పుకున్నట్టు అవుతుంది. అందుకే ఇప్పుడు స్పందిస్తున్నాను. ఇది ఒక పెద్ద కుట్ర. నా కుటుంబ సభ్యులే ఇందులో తెలియకుండా భాగమవుతున్నారు" అని ఆయన తెలిపారు. తన కెరీర్‌ను దెబ్బతీయడానికి చాలా ఏళ్లుగా ప్రయత్నాలు జరుగుతున్నాయని, తన సినిమాలకు మార్కెట్ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు"నా భార్య సునీత నా కెరీర్ గురించి ఆందోళన చెందుతోంది. అయితే, ఈ కుట్రలో ఆమెనే మొదటి బ్యాట్స్‌మన్‌గా వాడుకుంటున్నారన్న విషయం ఆమె ఊహించలేకపోతోంది" అని గోవింద వ్యాఖ్యానించారు. ఈ సమస్యల నుంచి తనను, తన కుటుంబాన్ని బయటపడేయాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని ఆయన భావోద్వేగానికి గురయ్యారు. "నా పిల్లల భవిష్యత్తు బాగుండాలి. మా మధ్య ఎలాంటి అపార్థాలు రాకూడదు" అని కోరుకున్నారు. గోవింద, సునీత 1987లో వివాహం చేసుకున్నారు. వీరికి కుమార్తె టీనా, కుమారుడు యశ్వర్ధన్ ఉన్నారు. టీనా 2015లో 'సెకండ్ హ్యాండ్ హజ్బెండ్' చిత్రం ద్వారా అరంగేట్రం చేయగా... యశ్వర్ధన్ త్వరలోనే వెండితెరపై కనిపించనున్నాడు.

# పోలీసింగ్‌కు టెక్నాలజీని జోడించాలి : డీజీపీ

హైదరాబాద్, జనవరి 18: గోల్కొండ :

అందివచ్చిన సాంకేతికతను పోలీసింగ్‌కు జోడిస్తే అద్భుత ఫలితాలు సాధిస్తామని డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. శనివారం పోలీసు అకాడమీలో ప్రొబేషనరీ డీఎస్పీలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. దేశంలో తెలంగాణ పోలీస్ నంబర్‌వన్‌గా ఎదగడానికి ప్రధానంగా సైబర్ నేరాలు, డ్రగ్స్‌ను అరికట్టడమేనని పేర్కొన్నారు. నాడు పోలీసులు ఫోర్స్‌గా పనిచేస్తే.. నేడు సర్వీసుగా పనిచేస్తున్నారని చెప్పారు. డ్రోన్ సర్వేలియన్స్ ద్వారా ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, క్రౌడ్ మేనేజ్‌మెంట్ చేస్తూ తెలంగాణ పోలీస్ గొప్ప పేరు పొందిందని వివరించారు. సీసీటీఎన్ఎస్ అండ్ ఐసీజేఎస్ ద్వారా పోలీస్, కోర్టులు, జైళ్ల విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్, డిప్యూటీ డైరెకర్లు కవిత, మధుకరస్వామి, అసిస్టెంట్ డైరెక్టర్ నరహరి, డీఎస్పీలు రామారావు, దేవారెడ్డి, అకాడమీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# మీలాంటి పక్షపాతిని చూడలేదు: ఏఆర్ రెహమాన్‌పై కంగనా ఫైర్

బాలీవుడ్‌లో మతపరమైన వివక్ష ఉందన్న ఏఆర్ రెహమాన్

ఆయన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన నటి కంగనా రనౌత్

రెహమాన్‌ను విద్వేషపూరిత వ్యక్తి అంటూ విమర్శలు

'ఎమర్జెన్సీ'కి సంగీతం అందించేందుకు నిరాకరించారని ఆరోపణ



బాలీవుడ్‌లో మతపరమైన వివక్ష ఉందంటూ ఆస్కార్ విజేత, ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతుండగా, ఈ వివాదంలోకి నటి, ఎంపీ కంగనా రనౌత్ ప్రవేశించారు. రెహమాన్‌పై ఆమె తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రెహమాన్ ఒక ద్వేషపూరిత, పక్షపాత వ్యక్తి అని, గతంలో ఆయన తనను కలవడానికి కూడా నిరాకరించారని సంచలన ఆరోపణలు చేశారు. ఇటీవల బీబీసీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఏఆర్ రెహమాన్ మాట్లాడుతూ, గత ఎనిమిదేళ్లలో హిందీ చిత్ర పరిశ్రమలో ఒక 'పెద్ద మార్పు' జరిగిందని, ఇది మతపరమైన అంశం (కమ్యూనల్ థింగ్) కావచ్చని అభిప్రాయపడ్డారు. దీనివల్లే తనకు బాలీవుడ్‌లో పని తగ్గిందని, ఈ విషయం తనకు పరోక్షంగా తెలిసిందని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలపై ఇప్పటికే శోభా డే, షాన్, జావేద్ అఖ్తర్ వంటి ప్రముఖులు స్పందించగా, ఇప్పుడు కంగనా ఘాటుగా బదులిచ్చారు. ఈ విషయంపై తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో కంగనా ఒక సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. "ప్రియమైన ఏఆర్ రెహమాన్ గారూ, నేను కాషాయ పార్టీ (బీజేపీ)కి మద్దతు ఇస్తున్నందుకు ఇండస్ట్రీలో ఎన్నో వివక్షలు, పక్షపాతాలు ఎదుర్కొంటున్నాను. కానీ నా జీవితంలో మీలాంటి ద్వేషపూరిత, పక్షపాత వైఖరి ఉన్న వ్యక్తిని ఎప్పుడూ చూడలేదు" అని ఆమె తీవ్రంగా విమర్శించారు. తాను దర్శకత్వం వహించిన 'ఎమర్జెన్సీ' చిత్రానికి సంగీతం అందించమని రెహమాన్‌ను సంప్రదించానని, అయితే ఆయన కనీసం కథ వినడానికి కూడా ఇష్టపడలేదని కంగనా ఆరోపించారు. "నేను మీకు కథ చెప్పాలనుకున్నాను. కానీ కథ చెప్పడం అటుంచి, నన్ను కలవడానికే మీరు నిరాకరించారు. అది ఒక వర్గానికి సంబంధించిన 'ప్రచార చిత్రం' అని భావించి, అందులో భాగం కావడానికి మీరు ఇష్టపడలేదని నాకు తెలిసింది" అని ఆమె పేర్కొన్నారు. అయితే, తన 'ఎమర్జెన్సీ' చిత్రాన్ని విమర్శకులు ఒక 'మాస్టర్‌పీస్' అని ప్రశంసించారని, సమతుల్య దృక్పథంతో ఉందని ప్రతిపక్ష నేతలు కూడా మెచ్చుకున్నారని కంగనా తెలిపారు. "కానీ మీరు ద్వేషంతో అంధులయ్యారు. మిమ్మల్ని చూస్తే జాలిగా ఉంది" అంటూ తన పోస్ట్‌ను ముగించారు. కంగనా చేసిన ఈ వ్యక్తిగత ఆరోపణలతో బాలీవుడ్‌లో పక్షపాతం, రాజకీయాలపై జరుగుతున్న చర్చ మరింత తీవ్రరూపం దాల్చింది.

# మీడియా కథనాల నేపథ్యంలో కీలక నిర్ణయం తీసుకున్న మంత్రి భట్టి విక్రమార్క

నైనీ బొగ్గు గని మైనింగ్ టెండర్‌ను రద్దు చేస్తున్నట్టు ప్రకటించిన భట్టి

కొత్తగా టెండర్లు పిలవాలని సింగరేణి యాజమాన్యానికి ఆదేశం

తనపై వచ్చిన ఆరోపణలు కట్టుకథలని తీవ్రంగా ఖండన

దివంగత నేత వైఎస్‌తో ఉన్న స్నేహం వల్లే కొందరు టార్గెట్ చేస్తున్నారని వ్యాఖ్య

టెండర్ నిబంధనలు సింగరేణి నిర్ణయిస్తుందని, మంత్రి కాదని స్పష్టీకరణ



తనపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక నిర్ణయం తీసుకున్నారు. నైనీ కోల్ బ్లాక్ మైనింగ్ టెండర్‌ను రద్దు చేయాలని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ యాజమాన్యాన్ని ఆదేశించినట్లు ఆదివారం ప్రకటించారు. ప్రభుత్వ రంగ సంస్థలకు కేంద్రం నిర్దేశించిన నిబంధనల ప్రకారమే కొత్తగా టెండర్లు పిలవాలని స్పష్టం చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడారు. నైనీ కోల్ బ్లాక్ టెండర్ ప్రక్రియలో తన పాత్ర ఉందంటూ ఒక తెలుగు టీవీ ఛానెల్, పత్రికలో వచ్చిన కథనాలను ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే ఇలాంటి కట్టుకథలు ప్రచురించారని ఆరోపించారు. ఇంకా ఎవరూ పాల్గొనని టెండర్ విషయంలో తమను ఎలా నిందిస్తారని కంపెనీ యాజమాన్యం తన దృష్టికి తెచ్చిందని వివరించారు. టెండర్ నిబంధనలను రూపొందించేది సింగరేణి యాజమాన్యమే తప్ప మంత్రి కాదన్న కనీస అవగాహన కూడా లేకుండా కథనాలు రాశారని విమర్శించారు. కాగా, ఒడిశాలోని నైనీ బొగ్గు గనిని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ దాదాపు దశాబ్దం క్రితం సింగరేణికి కేటాయించింది. గతేడాది ఏప్రిల్‌లో ఈ గనిలో బొగ్గు ఉత్పత్తిని భట్టి విక్రమార్క ప్రారంభించారు. సింగరేణి చరిత్రలో తెలంగాణ వెలుపల ఉత్పత్తి ప్రారంభించిన తొలి గని ఇదే కావడం గమనార్హం

## కాంగ్రెస్‌ను వంద మీటర్లు బొంద పెట్టే సమయం ఆసన్నం : మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

హైదరాబాద్ :జనవరి 18: గోల్కొండ

బీఆర్ఎస్ తెలంగాణ అస్థిత్వం, ఆత్మగౌరవమని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.బీఆర్ఎస్ గద్దెలు కూల్చాలన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు అర్థరహితం, అవివేకమని ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని వందమీటర్ల లోతున బొందపెట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని వెల్లడించారు.గత ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మీద దుష్ప్రచారం, కాంగ్రెస్ పార్టీ హామీలు నమ్మి ప్రజల మోసపోయారని పేర్కొన్నారు. కాంగ్రెస్, టీడీపీ పాలనలో అసమానతలు, వివక్ష మూలంగానే తెలంగాణ ఉద్యమం మొదలయిం దని, వీరి మోసాల కారణంగానే తెలంగాణ బిడ్డలు అమరులయ్యారని వివరించారు. ప్రజలు కాంగ్రెస్ గద్దెలు కూల్చే సమయం ఆసన్నమైం దని మాజీ మంత్రి అన్నారు.తెలంగాణలో ఉన్న కొద్దిమంది ఓట్ల కోసం టీడీపీ గురించి రేవంత్ రెడ్డి మొసలికన్నీరు కారుస్తున్నాడని విమర్శించారు. టీడీపీ ఇండియా కూటమిలో ఉందా ? బీజేపీ కూటమిలో ఉందా ? అసలు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీయేనా ? టీడీపీ పార్టీనా ? తేల్చు కోవాలని సూచించారు.ఓట్ల కోసం నాటకాలు ఆడితే అన్ని సార్లు ప్రజలు నమ్ముతారు అనుకోవడం అవివేకమని తెలిపారు.సీఎం హోదాలో ఉండి చిల్లరకూతలు కూయడం రేవంత్ రెడ్డి మానసిక స్థితికి అద్దం పడుతుందని ఆరోపించారు. సహచర మంత్రులతో ఉన్న విభేదాలతో ఏం చేయాలో పాలుపోక వాటి నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి ఈ వ్యాఖ్యలు చేసినట్లు భావిస్తున్నామని పేర్కొన్నారు.



## మంచిర్యాల జిల్లాలో దారుణం.. కొడుకును చంపి, తండ్రి ఆత్మహత్య

మంచిర్యాల : జనవరి 18: గోల్కొండ

జిల్లాలోని జన్నారం మండలంలో దారుణం చోటు చేసుకుంది. రాంపూర్ గ్రామానికి చెందిన పలగాని భూమయ్య( 40 ), కుమారుడు కార్తిక్ ( 10 ) నివాసం ఉంటున్నారు. కుమారుడు పుట్టుకతోనే దివ్యాంగుడు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న కొడుకును పోషించేందుకు ఆర్థిక స్తోమత లేకపోవడంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో దారుణానికి ఒడిగట్టాడు. ముందుగా కుమారుడి గొంతుకోసి చంపి అనంతరం తండ్రి కూడా గొంతు కోసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కొడుకు కోసం చేసిన అప్పులు తీర్చలేక, పని దొరకక ఈ ఘాతుకానికి పాల్పడిన ట్లు గ్రామస్థులు వివరించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.



## మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుందాం : దాస్యం వినయ్‌భాస్కర్

హనుమకొండ చౌరస్తా, జనవరి 18: గోల్కొండ

గ్రేటర్ వరంగల్ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకునేందుకు అందరం కృషి చేద్దామని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ పిలుపునిచ్చారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని బీఆర్ఎస్ కార్పొరేటర్లతో హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. మున్సిపల్ ఎన్నకలకు సమాయత్తం అవుదామనిని పిలుపునిచ్చారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటుతామని విశ్వాసం వ్యక్తం చేశారు.గ్రేటర్ వరంగల్ మేయర్ రిజర్వేషన్ ఖరారైన విషయంపై చర్చించారు.మున్సిపల్, గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ వైపు నిలుస్తారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల హయాంలో ఓరుగల్లు నగరానికి అనేక కేంద్ర, రాష్ట్రాల నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. గ్రేటర్ వరంగల్ పరిధిలో అంతర్గత రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ నిర్మాణాలు, పార్కులు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం కోసం కోట్లాది నిధులను వెచ్చించినట్లు తెలిపారు.రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో గ్రేటర్ వరంగల్‌కు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చేసిందేమీ లేదని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన నిధులతోనే ఇప్పటివరకు అభివృద్ధి పనులు చేశారని, రానున్న రోజుల్లో కార్పొరేషన్ వేదికగా స్థానిక సమస్యల పరిష్కారానికి పోరాడాలని పిలుపునిచ్చారు. నగరవాసులకు తాగునీరు సక్రమంగా అందేలా చూడాలని, పారిశుద్ధ్యం, వీధిదీపాల నిర్వహణ, స్థానిక మౌలిక వసతులు కల్పనలో ఎలాంటి అంతరాయాలు, లోపాలు లేకుండా చూసుకోవాలని సూచించారు. అనునిత్యం ప్రజల మధ్యలోనే ఉంటూ సమస్యలు పరిష్కరించాలని. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకులను ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుపెట్టుకుంటారని తెలిపారు. ప్రతిపక్ష పార్టీ ప్రతినిధులుగా ప్రజా సమస్యలపై పోరాడితే ప్రజల నుంచి ఆదరణ తప్పకుండా ఉంటుందని, సమస్యలు సైతం పరిష్కారమవుతాయన్నారు. సమావేశంలో కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, సంకు నర్సింగరావు, సోదా కిరణ్, ఇమ్మడి లోహిత రాజు, నాయకులు సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



# ద్రోహ బుద్ధి అనేది రేవంత్ రెడ్డి డీఎన్ఏలోనే ఉంది : హరీష్ రావు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మంలో చేసిన అనుచిత వ్యాఖ్యలను మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభా పక్ష డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు తీవ్రంగా ఖండించారు. ముమ్మాటికీ రేవంత్ రెడ్డిది ద్రోహ చరిత్ర.. అడుగడుగునా వెన్నుపోట్లు.. అనుక్షణం అబద్ధాలు.. రేవంత్ రెడ్డి రాజకీయ ప్రస్థానమే ద్రోహాల పుట్ట. ద్రోహ బుద్ధి అనేది రేవంత్ రెడ్డి డీఎన్ఏలోనే ఉందన్నారు. సమైక్యవాదుల కొమ్ముకాస్తూ, స్వరాష్ట్ర కాంక్షతో పోరాడిన ఉద్యమకారుల మీద తుపాకీ ఎక్కుపెట్టిన తెలంగాణ ద్రోహి రేవంత్. చంద్రబాబు తరపున ఎమ్మెల్యేలను కొనేందుకు నోట్ల బ్యాగులు మోస్తూ రెడ్ హ్యాండెడ్ గా దొరికిపోయిన 'ఓటుకు నోటు' దొంగ, ప్రజాస్వామ్య ద్రోహి రేవంత్ అని హరీష్ రావు అన్నారు.ఎన్టీఆర్ జన్మపర్యంతం ద్వేషించిన కాంగ్రెస్ లో చేరి, నమ్మిన పార్టీకి, నాయకుడికి వెన్నుపోటు పొడిచిన టీడీపీ ద్రోహి. సీఎం పదవి అనుభవిస్తూనే, కేంద్రంలోని బీజేపీతో చీకటి స్నేహాలు చేస్తూ సోనియా గాంధీని, రాహుల్ గాంధీని వంచిస్తున్ కాంగ్రెస్ ద్రోహి రేవంత్. కంచె చేను మేసినట్టు తానే ముఖ్యమంత్రి అయి వుండీ, రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగేలా బనకచర్ల లాంటి ప్రాజెక్టులకు కోసం పొరుగు రాష్ట్ర ప్రయోజనాలకు పని చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ద్రోహి రేవంత్. అవినీతి దాహం, ప్రజా ద్రోహం వెరసి రేవంత్ రెడ్డి అన్నారు.బీజేపీ, టీడీపీ కూటమికి మేలు చేసేలా రేవంత్ వ్యవహారశైలి.. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బీజేపీ సర్కార్‌ను వ్యతిరేకిస్తూ ఉంటే.. రేవంత్ మాత్రం బీజేపీ ప్రభుత్వాన్ని భుజాన మోస్తున్న టీడీపీపై బహిరంగంగా అభిమానం కురిపిం చడం వెనుక మతలబు ఏంటి..? కాంగ్రెస్ శత్రువులైన బీజేపీ, టీడీపీ కూటమికి మేలు చేసేలా రేవంత్ వ్యవహారశైలి ఉంది. పగలు రాహుల్ గాంధీ జపం.. రాత్రి బీజేపీ, టీడీపీ దోస్తీ.. రేవంత్ రాజకీయ యాత్ర మొత్తం గురువు చంద్రబాబు కనుసన్నలలోనే సాగుతున్నది. సోనియా గాంధీ ఇచ్చిన సీఎం పదవిని అనుభవిస్తూ.. కాంగ్రెస్ సిద్ధాంతాలకు తూట్లు పొడుస్తూ కమలం చెంతన, కమలానికి కాపు కాస్తున్నబాబు చెంతన చేరడం రేవంత్ ద్రోహబుద్ధికి పరాకాష్ట అని హరీష్ రావు మండిపడ్డారు.ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ జెండా దిమ్మెలను కూల్చాలని, ఒక ముఖ్యమంత్రి బహిరంగంగా పిలుపునివ్వడం అంటే.. అది రాష్ట్రంలో శాంతిభద్రతలను ప్రత్యక్షంగా దెబ్బతీయడమే. ఇది నేరాన్ని ప్రోత్సహించడం కాదా..? శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు బాధ్యత ఎటు పోయింది? సాక్షాత్తూ ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి, శాంతి భద్రతలను కాపాడే హోమ్ శాఖను నిర్వహిస్తున్న వ్యక్తి ఇంత బహిరంగంగా నేర చర్యలను, విద్వేషాలను రెచ్చగొడుతుంటే రాష్ట్ర డీజీపీ గారు ఎందుకు మౌనంగా ఉన్నారు? చట్టం అందరికీ ఒక్కటేనని నిరూపించే ధైర్యం పోలీస్ శాఖకు ఉందా..? అని హరీష్ రావు అడిగారు.రాజకీయంగా ఎదుర్కోలేక భౌతిక దాడులకు, ఆస్తుల ధ్వంసానికి సీఎం పిలుపునివ్వడం రేవంత్ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు హరీష్ రావు. ఇలాంటి చర్యలతో తెలంగాణలో అరాచకాన్ని సృష్టించాలని చూస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. బీఆర్ఎస్ దిమ్మెలు కూలగొడితే రేవంత్ దిమ్మతిరిగేలా బదులిస్తాం, ప్రజాక్షేత్రంలో ప్రజల చేతనే గుణపాఠం నేర్పుతా మన్నారు. తెలంగాణ డీజీపీ ఈ హింసను ప్రేరేపించే సీఎం వ్యాఖ్యలపై మీరు తీసుకునే చర్యలేమిటి..? రాష్ట్రంలో రాజ్యాంగం అమలవుతోందా..? లేక రేవంత్ రాజ్యాంగం నడుస్తోందా? అని హరీష్ రావు ప్రశ్నించారు.



# రాధాకృష్ణ వీకెండ్ స్టోరీపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సీరియస్

హైదరాబాద్ :జనవరి 18: గోల్కొండ

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఏబీఎన్ రాధాకృష్ణ వీకెండ్ స్టోరీపై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆ స్టోరీలో రాధాకృష్ణ తనపై ఆరోపణలు చేయడాన్ని ఆయన తప్పుపట్టారు. తాను 40 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నానని, ఈ 40 ఏళ్లలో తాను సమాజం మేలు కోసమే పనిచేశానని చెప్పారు. రాజకీయాల కోసం దిగజారుడు కథనాలు సృష్టించి, ప్రచారం చేసేంత వీక్ క్యారెక్టర్ తనది కాదని అన్నారు.తన మీద అబద్ధాలు రాసిన ఏబీఎన్ రాధాకృష్ణకు ఎవరి మీదో ఏదో ప్రేమ ఉండొచ్చునని భట్టి అన్నారు. లేదంటే తాను మొదటి నుంచి రాజశేఖర్ రెడ్డి సన్నిహితంగా ఉండేవాడినని, ఇప్పుడు ఆయన మీద కోపం రాధాకృష్ణ తనపై చూపించడానికి తప్పుడు కథనం రాసి ఉండొచ్చని చెప్పారు. కానీ తాను రాధాకృష్ణలా ఏదిపడితే అది మాట్లానని, ఏదీ పడితే అది రాయనని, ఎందుకంటే తనకు బాధ్యత ఉన్నదని వ్యాఖ్యానించారు.రూ.1600 కోట్ల నైని కోల్ బ్లాక్ గనుల టెండర్ల కోసం గొడవ పెరిగి పెద్దదై ఎన్టీవీ జర్నలిస్టుల అరెస్ట్ వరకు వెళ్లిందని రాధాకృష్ణ తన వీకెండ్ స్టోరీలో పేర్కొన్నారు. ఆ టెండర్ల రద్దు కారణంగానే మహిళా ఐఏఎస్ అధికారిణికి మంత్రితో సంబంధాలు అనే కథనం ఎన్టీవీలో ప్రచారం అయ్యిందని రాసుకొచ్చారు. దీని వెనుక భట్టి విక్రమార్క ఉన్నట్లు అనుమానం వ్యక్తంచేశారు.దాంతో రాధాకృష్ణ ఆరోపణలను భట్టి విక్రమార్క తప్పు పట్టారు. తన మీద ఆరోపణలు వచ్చినందుకే నైని కోల్ బ్లాక్ గనుల టెండర్లను క్యాన్సిల్ చేశానని, మళ్లీ కొత్త టెండర్లు వేయండని సింగరేణి సంస్థకు చెప్పానని తెలిపారు. ఈ విషయంపై సాయంత్రం మళ్లీ మాట్లాడుతానని ఆయన అన్నారు.



# దూసుకెళుతున్న వెండి... రూ.3 లక్షల మార్కుకు అత్యంత చేరువ!

ఆకాశమే హద్దుగా దూసుకెళుతున్న వెండి ధర


జనవరి నెలలోనే 22 శాతం పెరిగిన సిల్వర్

3 లక్షల రూపాయల మైలురాయికి చేరువలో రేటు

బంగారంతో పాటు వెండిని కొంటున్న కేంద్ర బ్యాంకులు

వెండి ధరల పెరుగుదల అప్రతిహతంగా కొనసాగుతోంది. పెట్టుబడిదారుల ఆసక్తిని చూరగొంటూ ఈ తెల్లని లోహం సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది. ఈ జనవరి నెలలోనే ఇప్పటివరకు 22 శాతం మేర ధర పెరిగి, ప్రధాన పెట్టుబడి సాధనాల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తోంది. ప్రస్తుతం కిలో వెండి ధర రూ. 3 లక్షల మైలురాయికి అత్యంత చేరువలో ఉంది. గత శుక్రవారం ఎంసీఎక్స్‌లో కిలో వెండి ధర రూ. 2,87,762 వద్ద ముగిసింది. గత ఏడాది ఏప్రిల్‌లో రూ. 95,917గా ఉన్న ధర, అప్పటి నుంచి దాదాపు 200 శాతం పెరగడం గమ నార్హం. సాధారణంగా మల్టీబ్యాగర్ స్టాక్స్‌లో కనిపించే ఈ తరహా రాబడి, కమోడిటీలో నమోదు కావడం విశేషం. గత వారమే కిలో వెండి రూ. 2,92,960 వద్ద సరికొత్త రికార్డును సృష్టించింది.వెండి ధరకు ఇంతటి డిమాండ్ రావడానికి పలు అంతర్జాతీయ అంశాలు దోహదం చేస్తున్నాయి. గత మూడేళ్లుగా పెద్ద ఎత్తున బంగారాన్ని కొనుగోలు చేసిన ప్రపంచ కేంద్ర బ్యాంకులు, ఇప్పుడు తమ నిల్వల్లోకి వెండిని కూడా చేర్చుకుంటున్నట్లు వస్తున్న నివేదికలు ధరలకు మరింత ఊతమిస్తున్నాయి. దీనికి తోడు, మార్కెట్లో భౌతిక వెండి నిల్వలు తగ్గడం కూడా ధరల పెరుగుదలకు మరో కారణంగా నిలుస్తోంది. నిజానికి, 2025 ప్రారంభంలో వెండిపై పెట్టుబడిదారులు పెద్దగా ఆసక్తి చూపలేదు. గత ఏడాది చివరి నాటికి వెండి ధర రూ. 1,10,000 చేరుకుంటుందని విశ్లేషకులు అంచనా వేయగా, ఆ మార్కును చాలా ముందే దాటేసింది. ఆ తర్వాత కూడా ఆగకుండా రూ. 2,54,000 స్థాయిని తాకి, అంచనాలను తలకిందులు చేసింది. ప్రస్తుత ముగింపు ధర ప్రకారం చూస్తే, రూ. 3 లక్షల మైలురాయిని దాటడానికి వెండికి కేవలం 4.2 శాతం పెరుగుదల మాత్రమే అవసరం. ఈ నేపథ్యంలో పెట్టుబడిదారుల దృష్టి ఇప్పుడు పూర్తిగా వెండిపైనే కేంద్రీకృతమై ఉంది.





## వజ్రాన్ని వదిలేసి అతడికి అవకాశాలిస్తారా.. గంభీర్‌పై నెటిజన్ల విమర్శలు..!

భారత క్రికెట్‌లో కొన్నిసార్లు ప్రతిభావంతులకు అవకాశాలు రాకపోవడం కొత్తేమీ కాదు. గత కొంతకాలంగా నిలకడగా రాణిస్తున్న అర్ష్‌దీప్ సింగ్ కూడా ఒక బాధితుడే. ఆసియా కప్‌లో.. అంతకుముందు టీ20 ప్రపంచకప్‌లో గొప్పగా రాణించినా ఈ పంజాబీ పేసర్‌ను పొట్టి ఫార్మాట్‌కే పరిమితం చేస్తున్నారు కోచ్ గౌతం గంభీర్, కెప్టెన్ శుభ్‌మన్ గిల్. న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌లో రెండు మ్యాచ్‌లకు అర్ష్‌దీప్‌ను బెంచ్‌కే పరిమితం చేయడంపై విమర్శలు రావడంతో ఎట్టకేలకు ఇండోర్ వన్డేలో అవకాశమిచ్చారు. వైట్‌బాల్ క్రికెట్లో తానెంత ప్రమాదకరమో చాటుతూ మూడు వికెట్లతో మెరిశాడీ లెఫ్ట్ ఆర్మ్ పేసర్.జస్ప్రీత్ బుమ్రా తర్వాత టీమిండియాకు అత్యుత్తమ వైట్‌బాల్ బౌలర్ అర్ష్‌దీప్ సింగే. అవును.. కొత్త బంతితో నిప్పులు చెరిగే ఈ పేసర్ టీ20ల్లో బుమ్రా కంటే ముందే వంద వికెట్ల క్లబ్‌లో చేరాడు. అలాంటిది అతడిని కోచ్ గంభీర్ పదే పదే బెంచ్‌కే పరిమితం చేస్తున్నాడు. హర్షిత్ రానాను వన్డే ఆల్‌రౌండర్‌గా తీర్చిదిద్దాలని వరుసగా అవకాలిస్తున్నాడు. బుమ్రా గైర్హాజరీలో అర్ష్‌దీప్‌ను ఆడించకుండా ప్రసిధ్ కృష్ణ ను ఆడిస్తున్నాడు. కానీ, రెండు మ్యాచుల్లో మూడు వికెట్లే తీసిన ప్రసిధ్ మెప్పించలేకపోయాడు. దాంతో.. మళ్లీ అర్ష్‌దీప్ వైపు చూడాల్సి వచ్చింది.తొలి ఓవర్లోనే ఇండోర్ వన్డేలో తొలి ఓవర్లోనే ఓపెనర్ హెన్రీ నికోల్స్(0)ను బౌల్డ్ చేసి తన ఎంపిక సరైందేనని నిరూపించాడీ స్పీడ్‌స్టర్. సెంచరీతో చెలరేగిన గ్లెన్ ఫిలిప్స్(106)ను, జకరీ ఫౌల్క్స్(10)ను వెనక్కి పంపి న్యూజిలాండ్ స్కోర్ వేగానికి బ్రేకులు వేశాడీ పేస్ గన్. దాంతో.. వజ్రాన్ని వదిలేసి ప్రసిధ్ కృష్ణను సానబెట్టాలని చూస్తారా? అని నెటిజన్లు హెడ్‌కోచ్ గౌతం గంభీర్, కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను విమర్శిస్తున్నారు. స్వదేశంలో ఫిబ్రవరి 7 నుంచి మొదలయ్యే పొట్టి ప్రపంచకప్‌లో, వచ్చే వన్డే వరల్డ్‌కప్‌లో అర్ష్‌దీప్ భారత విజయాల్లో కీలకమవుతాడని పలువురు అభిప్రాయ పడుతున్నారు.



## బంగ్లాదేశ్‌కు బిగ్ షాక్.. 'గ్రూప్ స్వాపింగ్'కు నిరాకరించిన ఐర్లాండ్..!

భారత్‌లో టీ20 ప్రపంచకప్ ఆడబోమని పంతం పట్టిన బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుకు బిగ్ షాక్ తగిలింది. శ్రీలంకలో ఆడేందుకు వీలు కల్పించేలా.. గ్రూప్ స్వాపింగ్ చేయాలని ఐసీసీ ని కోరిన బంగ్లా బోర్డుకు నిరాశే మిగిలింది. ఐర్లాండ్ స్థానంలో తమను గ్రూప్ బీలోకి మార్చాలని అభ్యర్థించిన బంగ్లాదేశ్ ఆశలపై క్రికెట్ ఐర్లాండ్ నీళ్లు చల్లింది. ఎట్టిపరిస్థితుల్లోనూ గ్రూప్ మారబోమని, శ్రీలంకలోనే తాము ప్రపంచకప్ మ్యాచ్‌లు ఆడుతామని ఆదివారం ఐర్లాండ్ స్పష్టం చేసింది.పొట్టి ప్రపంచకప్‌లో బంగ్లాదేశ్ మ్యాచ్‌లపై అనిశ్చితికి తెరపడం లేదు. ఐసీసీ సభ్యులు ఢాకా వెళ్లి.. ఆ బోర్డు సభ్యులతో చర్చలు జరిపినా వారు తమ నిర్ణయాన్ని మార్చుకోవడం లేదు. 'గ్రూప్ స్వాపింగ్ చేయండి.. ఐర్లాండ్‌ను గ్రూప్ సీలో.. మమ్మల్ని గ్రూప్ బీలోకి మారిస్తే మా జట్టు శ్రీలంకలో ఆడుతుంది' అని బంగ్లా బోర్డు ఐసీసీకి విన్నవించుకుంది.తమ సమస్యను పరిష్కరించుకునేందుకు ఐర్లాండ్‌ను గ్రూప్ మార్చాలని కోరడంపై ఆ దేశ క్రికెట్ బోర్డు భగ్గుమంది. 'పొట్టి ప్రపంచకప్ షెడ్యూల్‌పై మాకు స్పష్టమైన హామీ లభించింది. అందుకని ఐసీసీ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం మేము వరల్డ్‌కప్ మ్యాచ్‌లు శ్రీలంకలోనే ఆడుతాం' అని క్రికెట్ ఐర్లాండ్ కుండబద్దలు కొట్టినట్టు చెప్పింది. దాంతో.. బంగ్లాదేశ్ బోర్డు తదుపరి ఏం నిర్ణయం తీసుకోనుంది? షెడ్యూల్‌కు కట్టుబడి కోల్‌కతా, ముంబైలోనే లీగ్ మ్యాచ్‌లు ఆడుతుందా? అనేది అందరిలోఆసక్తి రేపుతోంది.


## నాటకీయతకు తెర.. చేయి కలిపిన భారత్-బంగ్లా ఆటగాళ్లు



ఇటీవలి కాలంలో ఇండియా-బంగ్లాదేశ్ మధ్య వివాదం నడుస్తున్న సంగతి తెలిసిందే. బంగ్లాదేశ్ లో హిందువులపై దాడుల నేపథ్యంలో ఇరు దేశాల సంబంధాలపై అనుమానాలు తలెత్తాయి. ఈ అంశం ప్రభావం ముందుగా ఇరు దేశాల మధ్య క్రికెట్ పై పడింది. ఐపీఎల్ నుంచి బంగ్లా ఆటగాడిని బీసీసీఐ తొలగిస్తే.. ఇండియాలో వచ్చే నెలలో జరగబోయే టీ20లో పాల్గొనబోమని బంగ్లా చెప్పింది.ఈ వివాదం ఇంకా కొనసాగుతూనే ఉంది. దీంతో రెండు దేశాల మధ్య క్రికెట్ సంబంధాలు బలహీనమయ్యాయి. ఇదే వివాదం ప్రభావం ప్రస్తుతం జరుగుతున్న అండర్-19 వరల్డ్ కప్ పై కూడా పడింది. శనివారం రెండు దేశాల మధ్య జరిగిన మ్యాచ సందర్భంగా ఇరు జట్ల కెప్టెన్లు మ్యాచుకు ముందు షేక్ హ్యాండ్స్ ఇచ్చుకోలేదు. ఇండియా కెప్టెన్ ఆయుష్ మాత్రే, బంగ్లా వైస్ కెప్టెన్ జవాద్ అబ్రర్ టాస్ సందర్భంగా పక్కపక్కనే నిలబడ్డా చేతులు కలపలేదు. దీంతో ఈ అంశం చర్చకు దారితీసింది. సాధారణంగా టాస్ సందర్భంగా ఇరు జట్ల కెప్టెన్లు షేక్ హ్యాండ్ ఇచ్చుకోవడం ఆనవాయితీ. కానీ, శనివారం టాస్ సందర్భంగా ఇది జరగలేదు. దీనిపై బంగ్లా క్రికెట్ బోర్డు వివరణ ఇచ్చింది. ఇది అనుకోకుండా జరిగిందని ఆ జట్టు బోర్డు తెలిపింది.అయితే, ఈ అంశానికి మ్యాచ్ అనంతరం తెరపడింది. ఈ మ్యాచులో ఇండియా గెలిచింది. తర్వాత ఎప్పట్లాగే ఇరు జట్ల ఆటగాళ్లు షేక్ హ్యాండ్స్ ఇచ్చుకున్నారు. దీంతో ఈ వివాదానికి తెరపడినట్లైంది. ఇక.. అనారోగ్యం కారణంగా బంగ్లా కెప్టెన్ టాస్ కు రాలేదు. గత ఏడాది ఆసియా కప్ సందర్భంగా ఇండియా-పాక్ ఆటగాళ్లు కూడా షేక్ హ్యాండ్స్ ఇచ్చుకోని సంగతి తెలిసిందే.

## శతకాలతో విరుచుకుపడిన మిచెల్, ఫిలిప్స్.. టీమిండియా సిరీస్ పట్టేసేనా..!

నిర్ణయాత్మక మూడో వన్డేలో న్యూజిలాండ్ మిడిలార్డర్ బ్యాటర్లు దంచేశారు. భారీ స్కోర్ చేసింది. 5 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయిన కివీస్‌ను ఒత్తిడిలోకి నెట్టాలనుకున్న భారత బౌలర్ల వ్యూహాలను తిప్పికొడుతూ డారిల్ మిచెల్(137), గ్లెన్ ఫిలిప్స్ (106) కొండంత స్కోర్ అందించారు. క్రీజులో కుదురుకున్న ఈ ద్వయం మిడిల్ ఓవర్లలో ఎడాపెడా ఫోర్లు, చెలరేగి స్కోర్ బోర్డును ఉరికించింది. సెంచరీ తర్వాత ఇద్దరూ ఔట్ కావడంతో స్కోర్ వేగం తక్కింది. ఆఖర్లో కెప్టెన్ మైఖేల్ బ్రేస్‌వెల్(28 నాటౌట్) ధనాధన్ ఆటతో స్కోర్ 330 దాటించాడు. దాంతో, టీమిండియాకు పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది.టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న న్యూజిలాండ్ ఆరంభంలో తడబడినా.. ఆ తర్వాత గొప్పగా పుంజుకంది. ఇన్నింగ్స్ మొదటి ఓవర్లోనే అర్ష్‌దీప్ సింగ్ సూపర్ డెలివరీతో ఓపెనర్ హెన్రీ నికోల్స్(0)ను బౌల్డ్ చేశాడు. ఫామ్‌లోలేని డెవాన్ కాన్వే(5)ను మళ్లీ హర్షిత్ రానానే పెలిలియన్ పంపాడు. 5 పరుగులకే రెండు వికెట్లు పడిన వేళ.. 'నేనున్నాగా' అంటూ డారిల్ మిచెల్(137) ఆపద్భాందవుడి పాత్ర పోషించాడు. విల్ యంగ్(30)తో కలిసి పవర్ ప్లేలో మరో వికెట్ పడకుండా ఆడిన అతడు.. ఆ తర్వాత గ్లెన్ ఫిలిఫ్స్(106)తో తన స్టయిల్ విధ్వంసంతో భారత బౌలర్లను భయపెట్టాడు. అతడిని బోల్తా కొట్టించాలని కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మిడిల్ ఓవర్లలో పేసర్లతో బౌలింగ్ చేయించినా పరుగులు రాబట్టాడు. నాలుగో వికెట్‌కు 150 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడీ చిచ్చరపిడుగు. పవర్ హిట్టింగ్‌తో అలరించిన ఫిలిప్స్ 83 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. వన్డేల్లో అతడికిది రెండో వంద. కాసేపటికే అర్ష్‌దీప్ సింగ్ ఓవర్లో అతడు కీపర్ రాహుల్ చేతికి చిక్కాడు. అనంతరం సిరాజ్ ఓవర్లో కుల్దీప్ చేతికి మిచెల్ కూడా దొరకగా.. భారత బౌలర్లు ఊపిరిపీల్చుకున్నారు. ఆఖర్లో కెప్టెన్ మైఖేల్ బ్రేస్‌వెల్(28 నాటౌట్), క్రిస్టన్ క్లార్కే()లు దూకుడుగా ఆడడంతో కివీస్ నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 338 రన్స్ చేసింది.ం



## రాడుకాను అలోవకగా.. రెండో రౌండ్‌లో అల్కరాస్..!

కొత్త ఏడాదిని టాప్ సీడ్స్ ఘనంగా ఆరంభించారు.ఆస్ట్రేలియన్ ఓపెన్ పురుషుల సింగిల్స్‌లో కార్లోస్ అల్కరాస్ మహిళల ఫేవరెట్ ఎమ్మా రాడుకాను అలవోక విజయంతో ముందంజ వేశారు. మెల్‌బోర్న్ పార్క్‌లో జరుగుతున్న ఈ గ్రాండ్‌స్లామ్ తొలి పోరులో 38 విన్నర్స్‌తో ఆడం వాల్టన్‌పై విరుచుకుపడిన అల్కరాస్ ఈ సీజన్‌లో మొదటి విజయం నమోదు చేశాడు.తొలి రౌండ్‌లో అల్కారస్‌కు ఆడమ్ వాల్టన్ గట్టిపోటీనిచ్చాడు. తొలి సెట్ 6-3తో గెలుపొందిన స్పెయిన్ కుర్రాడికి షాకిస్తూ.. రెండో సెట్‌లో (7-6) ఒక్క పాయింట్‌తో సొంతం చేసుకున్నాడు ఆడమ్. అయితే.. నిర్ణయాత్మక సెట్‌లో జోరు చూపించిన అల్కరాస్ 6-2తో ప్రత్యర్థిని మట్టికరిపించాడు. రెండో రౌండ్‌లో యన్నిక్ హన్ఫ్‌మన్‌తో అతడు తలపడనున్నాడు.

## నాలుగు వికెట్లు డౌన్.. ఛేజ్ మాస్టర్‌పైనే గెలుపు భారం..!



సిరీస్ ఫలితాన్ని నిర్ణయించే ఇండోర్ వన్డేలో భారత జట్టు కష్టాల్లో పడింది. పవర్ ప్లేలోనే ఓపెనర్లు వెనుదిరగగా.. శ్రేయాస్ అయ్యర్ (3), కేల్ రాహుల్ (1) సైతం పెవిలియన్ బాట పట్టారు. గత మ్యాచ్‌లో సెంరీతో మెరిసిన రాహుల్ ఈసారి కవర్స్‌లో సులువైన క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. దాంతో.. 71 పరుగులకే టీమిండియా ప్రధాన బ్యాటర్లు డగౌట్ చేరారు. ఛేజ్ మాస్టర్ విరాట్ కోహ్లీ(33 నాటౌట్), నితీశ్ కుమార్ రెడ్డి(5 నాటౌట్)లు జట్టును గెలిపించే బాధ్యత తీసుకున్నారు. 14 ఓవర్లకు స్కోర్.. 78-4. ఇంకా విజయానికి 260 పరుగులు అవసరం.న్యూజిలాండ్ నిర్దేశించిన భారీ ఛేదనను టీమిండియా ఓపెనర్లు రోహిత్ శర్మ(11), శుభ్‌మన్ గిల్(23) దూకుడగా ఆరంభించారు. కానీ, రోహిత్ మరోసారి స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగాడు. క్రీజులో కుదురుకున్నట్టే కనిపించిన కెప్టెన్ గిల్‌ను జేమీసన్ బౌల్డ్ చేశాడు. దాంతో, పవర్ ప్లేలోనే 45కే ఓపెనర్లు ఔటయ్యారు. పెద్ద షాట్‌కు యత్నించిన శ్రేయాస్ అయ్యర్(3) మిడాఫ్‌లోనే క్యాచ్ ఇవ్వగా.. కేఎల్ రాహుల్(1) సైతం స్పిన్నర్ లెనాక్స్ బౌలింగ్‌లో సులువైన క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరారు. మిచెల్, ఫిలిప్స్ శతకజోరు..నిర్ణయాత్మక మూడో వన్డేలో న్యూజిలాండ్ మిడిలార్డర్ బ్యాటర్లు దంచేశారు. 5 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయిన కివీస్‌ను ఒత్తిడిలోకి నెట్టాలనుకున్న భారత బౌలర్ల వ్యూహాలను తిప్పికొడుతూ డారిల్ మిచెల్(137), గ్లెన్ ఫిలిప్స్(106) కొండంత స్కోర్ అందించారు. క్రీజులో కుదురుకున్న ఈ ద్వయం మిడిల్ ఓవర్లలో ఎడాపెడా ఫోర్లు, చెలరేగి స్కోర్ బోర్డును ఉరికించింది. సెంచరీ తర్వాత ఇద్దరూ ఔట్ కావడంతో స్కోర్ వేగం తక్కింది. ఆఖర్లో కెప్టెన్ మైఖేల్ బ్రేస్‌వెల్(28 నాటౌట్) ధనాధన్ ఆటతో స్కోర్ 330 దాటించాడు. దాంతో, టీమిండియాకు పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది.

# సంక్రాంతి బరిలో చిరంజీవి హవా.. ఆరు రోజుల్లో బ్రేక్ ఈవెన్..!




ఈ సంక్రాంతికి మెగాస్టార్ చిరంజీవి మార్కెట్ స్ట్రెంగ్త్‌పై ఎలాంటి సందేహాలకు తావు లేకుండా స్పష్టత వచ్చింది. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన 'మన శంకర వరప్రసాద్ గారు విడుదలైనప్పటి నుంచే బాక్సాఫీస్‌ను షేక్ చేస్తూ దూసుకుపోతోంది. భారీ సినిమాల పోటీ మధ్యలోనూ ఈ చిత్రం రోజురోజుకూ కలెక్షన్లను పెంచుకుంటూ వెళ్లడం ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. తాజాగా మేకర్స్ విడుదల చేసిన అధికారిక అప్‌డేట్ ప్రకారం, కేవలం ఆరు రోజుల్లోనే ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ.261 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించింది. పండగ సెలవులను పూర్తిగా వినియోగించుకున్న ఈ మూవీ, విడుదలైన మొదటి వారంలోనే అసాధారణ రన్‌ను నమోదు చేసింది. చిరంజీవి స్టామినా ఇంకా తగ్గలేదని చెప్పడానికి ఇది గట్టి ఉదాహరణగా నిలుస్తోంది. సాధించిన మరో కీలక మైలురాయి ఏమిటంటేడ అన్ని ఏరియాల్లో ఆరు రోజుల్లోనే బ్రేక్ ఈవెన్ పూర్తి చేయడం. సాధారణంగా భారీ బడ్జెట్ చిత్రాలు సేఫ్ జోన్‌లోకి రావడానికి కనీసం పది రోజులు నుంచి రెండు వారాల సమయం పడుతుంది. కానీ ఈ సినిమా మాత్రం రికార్డ్ వేగంతో లాభాల బాట పట్టిందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. దీంతో బయ్యర్లకు ముందుగానే పండగ లాభాలు కనిపిస్తున్నాయి. దేశీయ మార్కెట్‌తో పాటు విదేశాల్లోనూ 'కు గట్టి ఆదరణ లభిస్తోంది. ముఖ్యంగా నార్త్ అమెరికాలో చిరంజీవి గత రికార్డులను దాటేస్తూ, కెరీర్‌లోనే అత్యధిక వసూళు రాబట్టిన చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. త్వరలోనే అక్కడ 3 మిలియన్ డాలర్ల మార్క్‌ను టచ్ చేసే అవకాశాలు ఉన్నాయని ట్రేడ్ అనలిస్టులు అంచనా వేస్తున్నారు.థియేటర్లతో పాటు ఆన్‌లైన్ టికెట్ ప్లాట్‌ఫామ్స్‌లోనూ హవా కొనసాగుతోంది. బుక్ మై షో వంటి యాప్స్‌లో భారీ అడ్వాన్స్ బుకింగ్స్ నమోదవుతూ, పాత రికార్డులను బద్దలు కొడుతోంది. వీకెండ్ అడ్వాన్స్ ట్రెండ్ చూస్తే, వచ్చే రోజుల్లో కూడా కలెక్షన్లు స్ట్రాంగ్‌గా కొనసాగనున్నట్లు తెలుస్తోంది. ఆరు రోజుల్లోనే రూ.261 కోట్ల మార్క్ దాటడంతో, 300 కోట్ల క్లబ్‌లోకి ఎంటర్ కావడం పెద్ద విషయం కాదని మేకర్స్ ధీమాగా ఉన్నారు. ఒక రీజినల్ కమర్షియల్ ఎంటర్‌టైనర్ ఈ స్థాయిలో వసూళ్లు సాధించడం టాలీవుడ్‌కు అరుదైన ఘనతగా మారింది. పూర్తి రన్‌లో ఈ సినిమా ఇండస్ట్రీ హిట్ ట్రాక్‌లోకి వెళ్లే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మొత్తంగా చూస్తే, 2026 ఆరంభంలోనే మెగాస్టార్ చిరంజీవి టాలీవుడ్‌కు స్ట్రాంగ్ ఓపెనింగ్ ఇచ్చారని చెప్పవచ్చు. ఇప్పుడు ఈ జోరు చూసిన తర్వాత, చిరంజీవి కుటుంబం నుంచి రాబోయే తదుపరి చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఎలాంటి రికార్డులు సృష్టిస్తాయో అన్న ఆసక్తి ప్రేక్షకుల్లో మరింత పెరుగుతోంది.




# సంక్రాంతి బరిలో 'అనగనగా ఒక రాజు' దూకుడు .. కటౌట్ కంటే కంటెంట్ ముఖ్యమంటున్న నెటిజన్స్

టాలీవుడ్‌లో ఈ తరం యంగ్ హీరోల్లో ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్న నటుడు నవీన్ పోలిశెట్టి. స్టార్ ఇమేజ్ కంటే కథ బలం, వినోదమే తన ఆయుధంగా ముందుకెళ్లే నవీన్డ ప్రతి సినిమాతో తన పరిధిని విస్తరించుకుంటూ ప్రేక్షకుల మనసుల్లో స్థిరమైన స్థానం సంపాదించుకుంటున్నారు. 'జాతి రత్నాలు'తో కామెడీ హీరోగా బలమైన ముద్ర వేసిన ఆయన, ఆ తర్వాత 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి'తో ఫ్యామిలీ ఆడియన్స్‌ను కూడా తనవైపు తిప్పుకున్నారు. ఇప్పుడు సంక్రాంతి కానుకగా వచ్చిన 'అనగనగా ఒక రాజు'తో మరోసారి తన మార్క్ ఎంటర్‌టైన్‌మెంట్ ఏంటో చూపించారు. జనవరి 14న విడుదలైన 'అనగనగా ఒక రాజు' మొదటి షో నుంచే పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. క్లీన్ కామెడీతో నవ్వులు పూయిస్తూ, చివర్లో భావోద్వేగాలకు చోటిచ్చిన ఈ సినిమాడ "ఇదే అసలైన పండగ సినిమా" అనే టాక్‌ను సంపాదించుకుంది.కుటుంబ సమేతంగా థియేటర్లకు వచ్చిన ప్రేక్షకులు సంతృప్తిగా బయటకు రావడం ఈ చిత్రానికి పెద్ద ప్లస్‌గా మారింది. కొత్త దర్శకుడు మారి కథను ఎక్కడా లాగకుండా, సరైన పేస్‌తో తెరకెక్కించాడని విమర్శకులు ప్రశంసిస్తున్నారు. బాక్సాఫీస్ దగ్గర ఈ సినిమా రన్ ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. విడుదలైన తొలి రోజే రూ.22 కోట్ల గ్రాస్ వసూళ్లు రాబట్టి గట్టి ఆరంభం చేసింది. ఆ తర్వాత మూడు రోజుల్లోనే రూ.61 కోట్లకు పైగా గ్రాస్ సాధించి సెన్సేషన్ క్రియేట్ చేసింది. రోజుకు సగటున రూ.20 కోట్లకు పైగా వసూళ్లు రాబడుతూ, సంక్రాంతి సెలవుల్లో స్ట్రాంగ్‌గా నిలిచింది. ఈ జోరు చూస్తే సెలవులు ముగిసేలోపు రూ.100 కోట్ల క్లబ్‌లోకి ఎంటర్ అవడం ఖాయమని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.దేశీయ మార్కెట్‌తో పాటు విదేశాల్లోనూ 'అనగనగా ఒక రాజు'కు అద్భుతమైన స్పందన లభిస్తోంది. ముఖ్యంగా అమెరికాలో భారీ ఆక్యుపెన్సీతో షోలు నడుస్తుండగా, మొదటి వారాంతం ముగిసేలోపు 1 మిలియన్ డాలర్ల మార్క్‌ను దాటింది. దీంతో 'జాతి రత్నాలు', 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి', 'అనగనగా ఒక రాజు'తో వరుసగా మూడు సినిమాలు 1 మిలియన్ డాలర్ క్లబ్‌లోకి తీసుకెళ్లిన యంగ్ హీరోగా నవీన్ అరుదైన రికార్డు సృష్టించారు. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి గ్లామర్‌తో పాటు నటనలోనూ ఆకట్టుకుంది. నవీన్‌తో ఆమె కెమిస్ట్రీ కథకు అదనపు ఆకర్షణగా నిలిచింది. మిక్కీ జె మేయర్ సంగీతం సినిమాకు ప్రాణంగా మారగా, పాటలు, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రేక్షకులను కథలో ముంచేశాయి. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై రూపొందిన ఈ చిత్రం నిర్మాణ విలువల పరంగానూ మంచి మార్కులు కొట్టేసింది.

# నా మాటల్ని తప్పుగా అర్థం చేసుకున్నారు: వివాదంపై ఏఆర్ రెహమాన్ వివరణ!

బాలీవుడ్‌లో మతపరమైన ధోరణులు పెరిగాయంటూ ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఒక ఇంటర్వ్యూలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. గత ఎనిమిదేళ్లుగా బాలీవుడ్‌లో పవర్ షిఫ్ట్ మారిందని సృజనాత్మకత లేని వ్యక్తుల చేతుల్లోకి పవర్ వెళ్లిందని ఆయన వ్యాఖ్యానించారు. దీనికి మతపరమైన అంశం ఓ కారణమై ఉండొచ్చు. అలాగే 'ఛావా' వంటి కొన్ని ప్రాజెక్టులు విభజనను ప్రోత్సహించేలా ఉన్నాయని ఆయన విమర్శించారు. అయితే రెహమాన్ చేసిన వ్యాఖ్యలు పెను దుమారం రేపిన నేపథ్యంలో ఆయన తాజాగా తన వివరణను ఇస్తూ ఒక అధికారిక ప్రకటనను విడుదల చేశారు. తన మాటల వెనుక ఉన్న అసలు ఉద్దేశ్యాన్ని స్పష్టం చేస్తూ భారతదేశం పట్ల తనకున్న అంకితభావాన్ని ఆయన మరోసారి చాటుకున్నారు. ఈ సందర్భంగా ఒక స్టేడియంలో వేలాదిమంది అభిమానులు 'మా తుఝే సలామ్' పాడుతున్న వీడియోను షేర్ చేస్తూ తన సందేశాన్ని వినిపించారు.భారతదేశమే తన స్ఫూర్తి అని, గురువు, తన ఇల్లు అని పేర్కొన్న రెహమాన్, సంగీతం ఎప్పుడూ తనను భారతీయ సంస్కృతితో అనుసంధానించే మార్గంగానే ఉందని తెలిపారు. కొన్నిసార్లు తన మాటలను తప్పుగా అర్థం చేసుకునే అవకాశం ఉందని, అయితే తన ఉద్దేశ్యం ఎప్పుడూ దేశాన్ని గౌరవించడం, సేవ చేయడం మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. ఎవరినీ బాధపెట్టడం తన ఉద్దేశ్యం కాదని, తనలోని నిజాయితీని అందరూ గుర్తిస్తారని ఆశిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.అలాగే తను ఎల్లప్పుడూ భారతదేశంలోని బహుళ సంస్కృతులను ప్రోత్సహిస్తున్నానని గుర్తు చేస్తూ, తాను చేపట్టిన పలు ప్రాజెక్టులను రెహమాన్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. ప్రధానమంత్రి సమక్షంలో నిర్వహించిన 'ఝాలా' ప్రదర్శన, నాగాలాండ్ యువ సంగీతకారులతో కలిసి పనిచేయడం, భారతదేశపు మొట్టమొదటి మల్టీకల్చరల్ వర్చువల్ బ్యాండ్ 'సీక్రెట్ మౌంటైన్'ను రూపొందించడం వంటి అంశాలను ఆయన ఉదహరించారు. అలాగే ప్రస్తుతం హాలీవుడ్ దిగ్గజం హన్స్ జిమ్మర్‌తో కలిసి 'రామాయణం' సినిమాకు సంగీతం అందించడం తన అదృష్టమని పేర్కొన్నారు.



# పాపులారిటీ కంటే ఎక్కువ.. సోషల్ మీడియా ఫాలోయింగ్‌పై భూమికా చావ్లా కామెంట్స్ వైరల్

యువకుడు సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై మెరిసింది ఢిల్లీ సుందరి భూమికా చావ్లా. ఆ తర్వాత రెండు దశాబ్దాలకుపైగా సినీ కెరీర్‌లో తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళం, భోజ్‌పురి, పంజాబీ భాషల్లో సినిమాలు చేస్తూ మంచి ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. తెలుగులో చివరగా సీతారామం, బట్టర్‌ఫ్లై సినిమాల్లో మెరిసిన ఈ భామ ప్రస్తుతం హిందీలె కేసర్ సింగ్ సినిమాలో నటిస్తోంది. ఈ బ్యూటీ సోషల్ మీడియా ప్రభావం (ఇన్‌ఫ్లుయెన్స్)గురించి చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.బాధ్యత, నమ్మకాలతో సోషల్ మీడియా ప్రభావం వస్తుందని అంటోంది భూమికా చావ్లా. ఆన్‌లైన్‌లో కనిపించే విషయమై ఈ భామ మాట్లాడుతూ.. ఇన్‌స్టాగ్రామ్‌లో తనకు 1.9 మిలియన్ ఫాలోవర్లుండటం అంటే కేవలం పాపులారిటీ (ప్రజాదరణ) కంటే ఎక్కువ విషయమని చెప్పింది. అర్థవంతమైన కంటెంట్ ప్రాధాన్యతను పాయింట్ చేస్తూ.. ఒకవేళ నేను ఫాలోవర్లను పాజిటివ్ (సానుకూల మార్గంలో) మార్గంలో (ఇన్‌ఫ్లూయెన్స్) ప్రభావం చూపించకపోతే దాని వల్ల ఉపయోగమేంటని ప్రశ్నించింది.ఒంటరిగా ట్రెండింగ్ అవడం కంటే ఇన్‌ఫ్లూయెన్సర్లు తమ అప్రోచ్‌ను స్ఫూర్తిని కలిగించేందుకు, ప్రేరణ కలిగించేలా, అవగాహన కల్పించేందుకు ఉపయోగించాలని.. ప్రభావం అనేది అర్థవంతంగా ఉండాలని చెప్పింది. యువతలో అభిప్రాయాలను రూపొందించే శక్తి సోషల్ మీడియాకు ఉందని, దాన్ని జాగ్రత్తగా హ్యాండిల్ చేయాల్సి ఉంటుందని చెప్పుకొచ్చింది భూమికా చావ్లా.



# కూతురి పేరును ప్రకటించిన రాజ్ కుమార్ రావు పత్రలేఖ.



బాలీవుడ్ స్టార్ దంపతులు రాజ్ కుమార్ రావు, పత్రలేఖ తమ గారాల పట్టి పేరును అధికారికంగా ప్రకటించారు. గతేడాది నవంబర్ 15న తమ నాలుగో వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఈ జంటకు ఆడపిల్ల జన్మించగా, నేడు ఆ పాపకు 'పార్వతి పాల్ రావు' అని నామకరణం చేసినట్లు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒక క్యూట్ ఫోటోను షేర్ చేస్తూ, "చేతులు జోడించి, నిండు మనసుతో మా అతిపెద్ద ఆశీర్వాదాన్ని మీకు పరిచయం చేస్తున్నాము" అంటూ రాసుకొచ్చారు. అయితే ఈ పేరు వెనుక ఒక ప్రత్యేకత కూడా ఉంది. పత్రలేఖ ఇంటి పేరైన 'పాల్' మరియు రాజ్ కుమార్ ఇంటి పేరైన 'రావు'ను కలిపి, పురాణాల్లో శక్తికి చిహ్నమైన 'పార్వతి' పేరును తమ కుమార్తెకు పెట్టినట్లు తెలుస్తుంది. ప్రస్తుతం షేర్ చేసిన ఫోటోలో పాప ముఖం కనిపించకపోయినప్పటికీ, తన చిట్టి చేతులతో తల్లిదండ్రుల వేళ్లను పట్టుకుని ఉన్న ఆ దృశ్యం నెటిజన్ల మనసు గెలుచుకుంటోంది. ఈ పోస్ట్ చూసిన సినీ ప్రముఖులు, అభిమానులు కొత్త తల్లిదండ్రులకు సోషల్ మీడియా వేదికగా పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

PRINTED AND PUBLISHED &Managing Director SHAHANAZ on behalf Sai Veeranjaneya printers H.no Kattarampur town, KARIMNAGAR, RNI No :TELTEL/2023/88463 EDITOR MUNEER MAHMAD Contact - 94942 84768